దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747

# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States

CORPORATE COMMERCE
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios
www.corporatecommerce.in
CA. China Masthan T
94188 66666

సంపుటి : 23 | సంచిక : 276 | ది. 10-1-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# తిరుపతి ఘటన నా మనసును కలచివేసింది..

## మీడియాతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- శ్రీ వేంకటేశ్వరుని సన్నిధిలో ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు..
- తిరుమలను పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే నా తపన
- తిరుమల పవిత్రతను కాపాడే బాధ్యత నాది
- భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరైన నిర్ణయాలు
- ఘటనపై న్యాయ విచారణ జరిపిస్తాం
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు చొప్పున ఆర్థిక సహాయం
- కాంట్రాక్టు ఉద్యోగాలూ ఇచ్చి అన్నివిధాలా ఆదుకుంటాం
- తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉంది





**తిరుపతి,జనవరి 9 (వార్తాప్రభ) :** తిరుపతి సంఘటన చాలా బాధాకరమైన ఘటన అని.. ఇది మనసును కలచివేసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ఎప్పుడూ మనసా వాచా ఎలాంటి అపశ్రుతీ జరక్కూడదు.. పవిత్రమైన దివ్యక్షేత్రంగా ఎప్పుడూ నిలబెట్టాలన్నదే తన తాపత్రయమని.. ఓ భక్తునిగా, ముఖ్యమంత్రిగా తిరుమల దివ్యక్షేత్ర పవిత్రతను కాపాడే బాధ్యతను ఎప్పుడూ తీసుకుంటున్నానని.. ఇకపైనా తీసుకుంటానని ఆయన స్పష్టం చేశారు. సంఘటన స్థలాన్ని చాలా నిశితంగా పరిశీలించి, ఆసుపత్రికి వెళ్లి అందరితోనూ మాట్లాడానని.. కొందరు తమ కుటుంబ సభ్యుల్ని, బంధువుల్ని, గ్రామస్థుల్ని పోగొట్టుకున్నవారు ఉన్నారని.. వారితోనూ మాట్లాడినట్లు తెలిపారు. అనంతరం కార్యాలయంలో సమీక్షించామని, అన్ని కోణాల్లోనూ సమాచారం ఉంటే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సరైన నిర్ణయాలు తీసుకోవాలనేది తన ఉద్దేశమని తెలిపారు. బోర్డు ఛైర్మన్, ఈవో, సభ్యులకు కూడా స్పష్టమైన ఆదేశాలిస్తున్నా. నిర్ణయాలపై బోర్డులో చర్చించి, వాటిని అమలుచేస్తారు. ఈ పవిత్ర క్షేత్రంలో అసమర్థతతోగానీ, అనాలోచిత చర్యల వల్లగానీ చేసిన పనుల వల్ల పవిత్రత దెబ్బతినే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. తెలిసిచేసినా, తెలియక చేసినా తప్పు తప్పే. అందరం కలిసి ఇక్కడ దేవునికి సేవ చేస్తున్నామనే భావన ఉండాలి. రాజకీయాలు చేయడానికి వీల్లేదు. రాజకీయాలకు అతీతంగా శ్రీ వేంకటేశ్వరునికి సేవచేస్తున్నామనే భావనతో అందరం ముందుకెళ్లాల్సిన అవసరముంది. భక్తుల మనోభావాల గురించి చెబుతూ కొండపై ఉన్నప్పుడు ఎంతసేపైనా క్యూలైన్లలో ఉంటాం. స్వామివారిని తలచుకుంటూ ఆయన లీలలు గుర్తుచేసుకుంటూ దేవుని సేవలో సన్నిధిలో ఉంటాం.. కానీ, తిరుపతిలో టోకెన్లు ఇవ్వడం మాకు సరైందని అనిపించడం లేదని భక్తులు చెప్పినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

**జరిగిన సంఘటనపై విచారాన్ని వ్యక్తం చేస్తున్నా..** వైకుంఠ ఏకాదశి.. ద్వాదశి.. రెండు రోజులు పవిత్రమైన రోజులు. అయితే పదిరోజులు చేశారని, ఎందుకు చేశారో తెలీదని, ఆగమ శాస్త్రాలు అనుమతిస్తాయో లేదో తెలీదని ముఖ్యమంత్రి అన్నారు. వేంకటేశ్వర స్వామి వెలసినప్పటి నుంచి ఏ సంప్రదాయాలు పాటిస్తున్నామో ఆ సంప్రదాయాలను ఉల్లంఘించడం కరెక్ట్ కాదనేది నా అభిప్రాయమని తెలిపారు. జరగరాని సంఘటన జరిగినదానికి విచారణను, బాధను, ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అన్ని దేవాలయాలనూ స్ట్రీమ్ లైన్ చేసి ఎక్కడా అపచారమనేది జరక్కుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చి.. ప్రసాదాల దగ్గరి నుంచి అన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేస్తున్న సందర్భంలో ఇలాంటి సంఘటన జరగడం బాధాకరమన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందిలేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని చాలా స్పష్టంగా చెబుతున్నట్లు తెలిపారు.

**ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ:** ఘటనలో ఆరుమంది మరణించారని, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని, వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షలు తక్షణమే ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని.. వారి కుటుంబ సభ్యులకు కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని.. వీరికి రూ. 5 లక్షలు చొప్పున సాయమందిస్తామని, 33 మందికి గాయాలయ్యాయని వారికి రూ. 2 లక్షలు చొప్పున సాయమందిస్తామని ప్రకటించారు. బాధలో ఉన్నప్పటికీ స్వామివారి దర్శనం చేసుకోవాలనే సంకల్పం వారిలో ఉందని.. దాన్ని నెరవేర్చేందుకు 35 మందికీ శుక్రవారం ప్రత్యేకంగా వైకుంఠ ద్వార దర్శనం చేయిస్తామని తెలిపారు. వారికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తామన్నారు. ఎస్పీ సుబ్బరాయుడు, జేఈవో గౌతమి, సీవీఎస్‌వో శ్రీధర్‌ను తక్షణమే బదిలీ చేస్తున్నామని తెలిపారు. ఘటనపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తున్నామని, వాస్తవాలను అధ్యయనం చేసి, ప్రభుత్వానికి రిపోర్టు ఇస్తారన్నారు. మేనేజ్‌మెంట్, ఎగ్జిక్యూటివ్స్.. ఇంకా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలిపారు. బోర్డు సభ్యులతో సహా ప్రతిఒక్కరూ సేవకులమనే భావనతో దేవుని సేవ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఈ పాత్రికేయ సమావేశంలో మంత్రుల బృందం రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, హోం మినిస్టర్ అనిత, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, జల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి ఈవో శ్యామలరావు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, పలువురు ఎమ్మెల్యేలు, ఎం ఎల్సిలు, టీటీడీ బోర్డు సభ్యులు తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# తిరుపతిలో తప్పు జరిగింది... క్షమించండి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

- టీటీడీ ఈ.వో. శ్యామలరావు, అడిషినల్ ఈవో వెంకయ్య చౌదరి బాధ్యతల నిర్వహణలో విఫలం
- అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది
- మృతుల ఇళ్లకు టీటీడీ సభ్యులు వెళ్ళి క్షమాపణలు కోరాలి
- టీటీడీ వ్యవహారాల్లో ప్రక్షాళన మొదలవ్వాలి...
- వి.ఐ.పి.లపై కాదు సామాన్యుల దర్శనాలపై దృష్టిపెట్టాలి





**తిరుపతి,జనవరి 9 (వార్తాప్రభ) :** తిరుపతి తొక్కిసలాట ఘటన ప్రదేశం పరిశీలన... క్షతగాత్రులకు పరామర్శ అనంతరం మీడియాతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తప్పు జరిగింది.. బాధ్యత తీసుకుంటాము అన్నారు. మృతుల కుటుంబీకులు, క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వర స్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్కరినీ క్షమించమని ప్రభుత్వం కోరుతోంది అన్నారు. గురువారం సాయంత్రం పవన్ కల్యాణ్ తిరుపతి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా తొక్కిసలాట చోటు చేసుకున్న బైరాగిపట్టెడ ప్రాంతంలోని పద్మావతి పార్క్, రామానాయుడు పబ్లిక్ స్కూల్ పరిసరాలను పరిశీలించారు. అక్కడ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు ఆనంద సాయి, జిల్లా జాయింట్ కలెక్టర్, చిత్తూరు ఎస్పీ, డిఎస్పీలతో చర్చించారు. ప్రమాదానికిగల కారణాల గురించి ప్రశ్నించారు. అక్కడి నుంచి స్విమ్స్ కు చేరుకొని చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. వైద్య సిబ్బందితో మాట్లాడి క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్నవారినీ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "తొక్కిసలాట ఘటనకు టీటీడీ ఈవో శ్యామలరావు, అడిషినల్ ఈవో వెంకయ్య చౌదరి బాధ్యత తీసుకోవాలి. వారు తమ బాధ్యతల నిర్వహణలో విఫలం అయ్యారు. వారి మధ్య, పాలక మండలి మధ్య గ్యాప్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో పోలీసులు బాధ్యత తీసుకోవాలి. క్రౌడ్ మేనేజ్మెంట్ సరిగా జరగలేదని భక్తులు చెబుతున్నారు. టీటీడీ సిబ్బంది, పోలీసులు ఉండి కూడా ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఇంతమంది పోలీసు అధికారులున్నా తప్పు ఎందుకు జగిరింది? పోలీసు శాఖ నిర్లక్ష్యంపై సి.ఎం. దృష్టికీ, డీజీపీ దృష్టికీ తీసుకువెళ్తాను.

**ప్రక్షాళన మొదలు కావాలి..** తొక్కిసలాట జరిగితే సహాయక చర్యలు ఎలా ఉండాలనే ప్రణాళిక కూడా లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికారులు చేసిన తప్పులకు మేము తిట్లు తింటున్నాము. వ్యక్తులు చేసిన తప్పులు రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్నాయి. ప్రక్షాళన మొదలు కావాల్సిన అవసరం ఉంది. ఈవో శ్యామల రావు, ఏఈవో వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డు ఛైర్మన్ మేల్కొవాలి. వి.ఐ.పి.లపై కాదు సామాన్యులకు దర్శనాలపై దృష్టిపెట్టాలి. మృతుల కుటుంబాల దగ్గరకు టీటీడీ సభ్యులు, అధికారులు వెళ్ళి క్షమాపణలు చెప్పాలి" అన్నారు.

# తిరుపతి ఘటన.. గరికపాటి ప్రవచనం వైరల్



**విజయవాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ సంఘటన నేపథ్యంలో ప్రముఖ ప్రవచనకారుడు గరికపాటి నరసింహారావు గతంలో ఇచ్చిన ప్రవచనం వైరల్‌గా మారింది. ఆయన చెప్పిన సూత్రాలు ప్రస్తుతం భక్తుల మధ్య చర్చకు దారి తీసాయి. గరికపాటి వ్యాఖ్యల ప్రకారం భగవంతుడి దర్శనానికి ప్రత్యేక రోజులు లేదా ముహూర్తాలు అవసరం లేదని స్పష్టం చేశారు. గరికపాటి చెప్పినట్లుగా, ముక్కోటి ఏకాదశి రోజునే దర్శనం కోసం పోటెత్తడం అనవసరమని, భక్తులు అదే రోజు రావాలని ఆత్రంగా ఎగబడితే ప్రమాదాలే జరుగుతాయని హెచ్చరించారు. భక్తులు రెండు మూడు రోజులు ఆగి వెళ్లినా పుణ్యం కరిగిపోదని ఆయన పేర్కొన్నారు. దర్శనం ఆలస్యమైనా భగవంతుడు శపించడని, భక్తుల ఆత్మీయ శ్రద్ధ ముఖ్యమని గరికపాటి స్పష్టం చేశారు. భక్తుల భద్రత, ధార్మిక చింతన రెండూ సమసమాజంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రమాదంతో పాటు గరికపాటి మాటలు మళ్లీ చర్చకు వచ్చాయి. "శరీరాన్ని మించిన క్షేత్రం లేదు, మనస్సును మించిన తీర్థం లేదు" అని ఆయన చెప్పిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. పుణ్యక్షేత్రాలకు వెళ్లే ముందు మనస్సు నిండా భక్తి ఉండాలని, ఆధ్యాత్మికతకు గొప్పతనం ఇవ్వాలని ఆయన సందేశమిచ్చారు. ఇలాంటి ఘోరాలు పునరావృతం కాకుండా భక్తులు సానుకూలంగా ఆలోచించి, రద్దీ సమయంలో దూరంగా ఉండాలని పండితులు సూచిస్తున్నారు.

# 2025 లో పై చేయి పందెపు రాయుళ్లదా.. పోలీసుల దా...!



**గన్నవరం/విజయవాడ, జనవరి 9 (వార్తాప్రభ) :** సంక్రాంతి పండుగ వస్తుందంటే ముందుగా గుర్తు వచ్చేది కోడిపందాలు ఈ కోడి పందాలను చూసేందుకు దేశ విదేశాలలో ఉన్న ఈ ప్రాంత వాసులు కుటుంబ సమేతంగా వారి వారి స్వగ్రామాలకు వస్తూ ఉంటారు పండుగ మూడు రోజులు వారి కుటుంబ సభ్యులకు స్నేహితులతోనూ ఆనందోత్సవాలను పంచుకుంటూ ఉంటారు. కానీ గత కొన్ని సంవత్సరాల నుండి సంక్రాంతి పండుగ ముందు పోలీసులు జిల్లా అధికారులు ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్య తీసుకుంటాం అంటూ హెచ్చరికలు జారీ చేయడం కోడిపందెపరాయుళ్లను కోళ్లకు కత్తులు కట్టే వాళ్ళని పోలీసులు అదుపులో తీసుకొని బైండోవర్ చేయడం ఆయా ప్రాంతాలలో సమావేశాల ద్వారా మైకుల ద్వారా కోడి పందాలు నిర్వహిస్తే చర్య తీసుకుంటామని వారిపై షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరికలు జారీ చేయడం మనం చూస్తూనే ఉంటున్నాం కానీ పండుగ ఆఖరి మూడు రోజులు పోలీసులు చేసిన హెచ్చరికలను సైతం మరచి ఎక్కడా కనిపించకుండా స్టేషన్ కే పరిమితం అవడం కూడా మనం చూస్తున్నాం హెచ్చరికలకు అనుగుణంగా పోలీసులు ఎక్కడా కోడిపందాలు నిర్వహించకుండా నిలుపుదల చేస్తారని అందరం ఎదురుచూస్తూ ఉంటాం కానీ ఎన్ని హెచ్చరికలు జారీ చేసిన ఎంతమందిని బైండోవర్ చేసిన ఆఖరికి కోడిపందాపు రాయుళ్లదే పైచేయిగా నిలిచి పెద్ద ఎత్తున కోడి పందాలు నిర్వహించడం జరుగుతుంది. ఎవరైనా పోలీసులకు కోడిపందాలు నిర్వహిస్తున్నారని చెప్పడానికి ప్రయత్నం చేసిన ఫోన్ మొగదు లిఫ్ట్ చేయరు ఇదంతా గత కొన్ని సంవత్సరాల నుండి అందరూ వింటున్నది చూస్తున్నది కానీ ఈసారైనా కోడిపందెపరాయుళ్లపై పోలీసులు పై చెయ్య సాధించి కోడిపందాలను నిలుపుదల చేస్తారు అనుకోవటం అవివేకం కోడిపందాలు పెద్ద ఎత్తున నిర్వహించడమే కాకుండా అక్కడే పేకాట చిత్తులు ఆటలు ఆడడమే కాకుండా మద్యం ఏరులై పారి ము క్క అక్కడే దొరకడం జరుగుతుంది. మరల ఇప్పుడు 2025లో సంక్రాంతిని పురస్కరించుకుని కోడి పందాలు నిర్వహిస్తే చర్య తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. రాజకీయ పలుకుబడులతో పండుగ మూడు రోజులు ఎక్కడ ఎక్కడ కోడిపందాలు నిర్వహిస్తూ పెద్ద ఎత్తున పందాలు కాస్తూ పేకాట శిబిరాలు నిర్వహిస్తూ ఉంటారు కానీ వారిపై చర్యలు తీసుకోవడానికి ఎవరు సాహసించని పరిస్థితి ఈసారైనా కోటి పందాలను ఎక్కడ నిర్వహించకుండా చర్య తీసుకుంటారేమో వేచి చూద్దాం ఇది ఎలా ఉండగా ప్రతి సంవత్సరం మచిలీపట్నం పెడన అవనిగడ్డ పామర్రు గుడివాడ పెనమలూరు నియోజకవర్గాలలో పెద్ద ఎత్తున కోడిపందాలు పండుగ మూడు రోజులు నిర్వహిస్తున్న విషయం అందరికీ తెలిసిందే.

# సీఎం దార్శనికతకు నిదర్శనం ఆర్టీజీఎస్

- క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి డాటా ఎంతో ముఖ్యం
- ప్రభుత్వ పనితీరులో ఆర్టీజీ సహకారం ఎంతో అవసరం
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్



**అమరావతి,జనవరి 9 (వార్తాప్రభ) :** ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఒక నిదర్శనమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. టెక్నాలజీలో పాలన కొత్త పుంతలు తొక్కించగలమని ఆర్టీజీఎస్ ద్వారా సీఎం నిరూపించారని తెలిపారు. గురువారం ఆయన సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మంత్రికి స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతమంది వ్యవస్థ కలిగి ఉండటం అద్భుతమన్నారు. ఈ సాంకేతిక సదుపాయంతో ప్రభుత్వంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చేపట్టగలమన్న నమ్మకం ఆర్టీజీఎస్‌ను చూశాకా కలుగుతోందన్నారు. టెక్నాలజీ కలిగి ఉండటం ఒక ఎత్తైతే, డాటా కలిగి ఉండటం అనేది చాలా ముఖ్యమన్నారు. డాటా వాస్తవాన్ని చాటుతుందని, డాటాను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తులు, పథకాలు అమలు తీరు, లబ్దిదారులకు పథకాలు ఎలా అందుతున్నాయి తదితర అంశాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్‌ను ప్రజలకు ఒక పద్దతి ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ, పురపాలక స్థాయిలో అందించడానికి ఆర్టీజీఎస్ చక్కగా పనిచేస్తోందన్నారు. ఈ సమాచారంలో శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అలాగే కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచేలా ఉపయోగించుకోవచ్చని ఆర్టీజీఎస్‌ను చూశాకా నమ్మకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాంకేతిక సహకారం అందించడంలో అద్భుతంగా పనిచేస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రం, ఒకే పౌరుడు, ఒకే డాటా విధానంతో స్మార్ట్ గవర్నెన్స్‌ను ప్రజలకు అందించే విధంగా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు తనవద్ద ఉన్న డాటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు.

# మోహన్ బాబు క్షమాపణలకు సిద్ధం: సుప్రీం కోర్టు తీర్పు



**న్యూఢిల్లీ,జనవరి 9 (వార్తాప్రభ) :** జర్నలిస్టుపై దాడి కేసులో పోలీసులు ఎటువంటి బలవంతపు చర్యలు తీసుకోకూడదని ఆదేశిస్తూ నటుడు మోహన్ బాబుకు సుప్రీం కోర్టు ఈ రోజు (జనవరి 9) మధ్యంతర ఉపశమనం ఇచ్చింది. టీవీ9 జర్నలిస్ట్ కరస్పాండెంట్ నుండి వైర్లెస్ మైక్ తీసుకొని అతనిపై విసిరి తీవ్ర గాయాలు కలిగించాడని ఆరోపణలు ఉన్నాయి. ముందస్తు బెయిల్ను తిరస్కరించిన తెలంగాణ హైకోర్టు డిసెంబర్ 23 ఉత్తర్వులకు వ్యతిరేకంగా బహు దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లో జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం 4 వారాల పాటు తిరిగి ఇవ్వాల్సిన నోటీసు జారీ చేసింది. జర్నలిస్టుకు తీవ్ర గాయమైందని, ఆయనకు శస్త్రచికిత్స జరిగిందని హైకోర్టు అభిప్రాయపడింది. తన ఫిర్యాదును ఉపసంహరించుకోవడానికి ఫిర్యాదుదారుని ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్న నిర్దిష్ట ఆరోపణతో సహా బాబుపై తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. బాబు తరఫున హాజరైన సీనియర్ అడ్వకేట్ ముకుల్ రోహత్గి ప్రారంభంలో గాయం ఏ పరిస్థితిలో జరిగిందో వివరించారు. ఆయన మాట్లాడుతూ, మోహన్ బాబుకు తన కుమారుడితో వివాదం ఉందని, ఆ సమయంలో 20-30 మంది మీడియా సిబ్బందితో కలిసి కొడుకు తన ఇంట్లోకి ప్రవేశించాడని ఆయన పేర్కొన్నారు. ఆ క్షణంలో బాబు జర్నలిస్టుపై మైక్ విసిరాడని, దాని కోసం బహిరంగంగా క్షమాపణలు చెప్పడానికి, అవసరమైతే పరిహారం చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నాడని రోహత్గి పేర్కొన్నాడు. ముఖ్యంగా, ఆసుపత్రిలో జర్నలిస్టును పరామర్శించడానికి బాబు వెళ్లారని, విచారం వ్యక్తం చేశారని రోహత్గి పేర్కొన్నారు. అయితే, జర్నలిస్టు తరఫున హాజరైన న్యాయవాది ఈ దాడి కారణంగా జర్నలిస్టు 5 రోజులపాటు ఆసుపత్రిలో ఉండిపోవాల్సి వచ్చిందని, దవడ పునర్నిర్మాణ శస్త్రచికిత్స చేయించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ఈ అంశంపై ముకుల్ రోహత్గి వ్యాఖ్యానిస్తూ, "ఇది జైలులో ఉండే కేసు కాదు. గొడవ జరిగింది, నేను క్షమాపణలు కోరుతున్నాను. వారు హత్య ప్రయత్నాన్ని జోడించారు. నేను క్షమాపణలు చెప్పగలను, పరిహారం చెల్లించగలను.. ఇది క్షణాల్లో జరిగింది. 20 మంది నా ఇంట్లోకి ప్రవేశించారు. వారికి ఎటువంటి కారణం లేదు.. నేను ఒక ప్రసిద్ధ నటుడిని. ఎవరినీ చంపడం లేదా బాధపెట్టడం నాకు ఇష్టం లేదు" అని అన్నారు. సంబంధిత పక్షాల నుండి న్యాయవాదిని క్లుప్తంగా విన్న తర-ువాత, అతనికి పరిహారం ఇవ్వాలనుకుంటున్నారా అనే దానిపై సూచనలను కోరమని జర్నలిస్టు తరఫు న్యాయవాదిని కోర్టు కోరింది.

# సంక్రాంతి సంప్రదాయ పండగ



**కాకినాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** సంక్రాంతి సంప్రదాయ పండగని ఎమ్.ఎస్.ఎన్ చారిటిస్ కార్యనిర్వహణాధికారి కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి అన్నారు. జగన్నాధపురం ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు ఎయిడెడ్ ఉన్నత పాఠశాల నందు గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలను ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు,కబడ్డీ, పతంగుల పోటీలు, సాంప్రదాయ వంటకాల ప్రదర్శన,భోగిమంటలు వేసారు.విద్యార్థుల నిర్వహించిన కోలాటం అందరినీ అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్.ఎస్.ఎన్ చారిటీసు కార్యనిర్వహణాధికారి మరియు కరస్పాండెంట్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచి సాంప్రదాయాలు,నైతిక విలువలను అలవరచాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమనికి అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.ఎస్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పిల్లలు ఆడుతూ పాడుతూ విద్య నేర్చుకోవడానికి పండగ పరమార్థం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటి ఛైర్మన్ జి.సాయినంద కుమార్, వైస్ ఛైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు ఎమ్.వి.ఎస్.రామకృష్ణ, కేసరి శ్రీనివాసరావు, శ్రీహరి రావు నాయుడు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మానసిక ఉల్లాసానికి మహా క్రీడా వేదిక మన నరసాపురం

## ● హర్షం వ్యక్తం చేసిన అధికారులు







**విస్సన్నపేట,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో విశాలమైన ప్రాంగణాలలో విద్యార్థిని విద్యార్థులు క్రీడ లలో నైపుణ్యం సాధించేందుకు అనువుగా సువిశాలమైన ప్రాంగణాలను 13 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్నట్లు టిడిపి సీనియర్ నాయకులు ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు( బుడ్డయ్య )తెలిపారు. గురువారం ఎస్ సి గురుకుల పాఠశాలలకు చెందిన డిసిఒ మురళీకృష్ణ జాయింట్ సెక్రెటరీ డిప్యూటీ కలెక్టర్ రాజ్యలక్ష్మి ఎస్ ఈ టెక్నికల్ విజయ్ కుమార్ తదితరులు కబడ్డీ కోకో వాలీబాల్ క్రికెట్ తదితర 12 రకాల అనువైన క్రీడా కోర్టులను లక్షల రూపాయల వ్యయంతో నైనానందకారంగా నభూతో న భవిష్యతి అన్న చందంగా ఏర్పాటు చేయడం పట్ల అధికారులు బుడ్డయ్య ను అభినందించారు. పది ఎకరాల స్థలాన్ని ఇచ్చి ఊరుకోకుండా ఈరోజుకి కూడా ఊరు మంచి కొరకు అహర్నిశలు కృషి చేయడం పట్ల వారు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో కూడా ఇదేవిధంగా బాల బాలికలకు ఆట స్థలాలను ఏర్పాటు చేస్తున్నామని పహరి గోడ నిర్మాణం కూడా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయిలో ఒకే గ్రామంలో పది లక్షల రూపాయలకు పైగా ఖర్చుపెట్టి రెండు చోట్ల క్రీడా ప్రాంగణాలను షటిల్ టెన్నిస్ త్రో బాల్ 100 మీటర్స్ రన్నింగ్ 200 మీటర్స్ రన్నింగ్ కబాడీ కోకో వాలీబాల్ తదితర గ్రౌండ్ లను విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకొని శిక్షణ పొందే మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి ఆపై జాతీయ స్థాయి వరకు ఎదిగేందుకు ఆపై ఉద్యోగాలలో కూడా స్పోర్ట్స్ మెరిట్ లో సాధించేందుకు పునాదులు వేసిన ఘనత మన బుడ్డయ్యదేనని సర్వత్ర అంటున్నారు. అందరూ బాగుండాలి వారందరి మధ్య నేను ఉండాలి పదిమంది ఆనందం మనకు ఆనందమేనని ఆయన చెప్పారు. గ్రామాలు బాగుంటేనే మండలాలు బాగుంటాయని మండలాలు బాగుంటేనే జిల్లాలు అదే స్థాయిలో రాష్ట్రం అభివృద్ధి చెందని అప్పుడే దేశపటంలో మనకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలియజేశారు. అధికారులు తరగతి గదులు పరిశీలించి ఉపాధ్యాయుల క్వార్టర్స్ నందు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విషయానికి ఎకౌంటబులిటీ అవసరమని పనిని బట్టి పారిశు ధ్యనికి టేబుల్ ప్రకారం అమౌంట్ ఇవ్వవలసి ఉంటుందని పనిచేయకపోతే తగ్గించడం జరుగుతుందని ప్రతిదీ రికార్డు చేయాలని వారు ప్రిన్సిపల్ శ్యామలకు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడి రమేష్ మండల తెలుగు యువత అధ్యక్షులు బెజవాడ నాని తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరు శరవేగంగా సిసి రోడ్లు నిర్మాణ పనులు

## ● గ్రామ పంచాయితీ నిధులు రూ.35 లక్షలతో సీసీ రోడ్లు, కల్వర్టుల నిర్మాణ పనులు ప్రారంభం



**మైలవరం (పుల్లూరు),జనవరి 9 (వార్తాప్రభ) :** మండలంలోని పుల్లూరు గ్రామం బీసీ కాలనీతో పాటు వివిధ ఏరియాలలో సీసీ రోడ్లు,కల్వర్టుల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. గ్రామపంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.15 లక్షలు,గ్రామ పంచాయితీ సాధారణ నిధులు రూ.20 లక్షలు వెరసి మొత్తం రూ.35 లక్షలతో సీసీ రోడ్లతో పాటు పలు చోట్ల కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టినట్లు ఆ గ్రామ సర్పంచ్ కొనకళ్ల నాగమల్లేశ్వరి తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు,కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీసీ రోడ్లు పనులు ప్రారంభించిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,పుల్లూరు పిఏసిఎస్ మాజీ చైర్ పర్సన్ చిలుకూరి రామకృష్ణారెడ్డి (రామిరెడ్డి), ఉండ్రకుంట తిరుపతిరావు, రోశయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి పోటీలలో పురిటిగడ్డ విద్యార్థినికి బహుమతి



**మచిలీపట్నం,జనవరి 9 (వార్తాప్రభ) :** బాలబాలికలల్లో ఉండే సృజనాత్మక శక్తిని వెలికితీసే విధంగా సమగ్రశిక్షా అభియాన్ వారు జిల్లా స్థాయిలో రంగోత్సవ్ పోటీలను అంగలూరు డైట్ నందు ఈరోజు అనగా 7–1-25 న నిర్వహించారు. జానపదనృత్యం విభాగంలో పురిటిగడ్డ పాఠశాలలోని ఆరవతరగతి చదువుతున్న D.కల్యాణి తృతీయ స్థానంలో నిలిచింది. ప్రశంసాపత్రము, నగదు బహుమతిని డైట్అధ్యాపక వర్గం అందజేశారు.ఈ సందర్భంగా బహుమతి పొందిన డి.కల్యాణిని, విద్యార్థినిని నృత్యపోటీకి ప్రోత్సహించి పంపిన ఈ పాఠశాల తెలుగు అధ్యాపకురాలు డా. ఓలేటి ఉమాసరస్వతిని, డ్రాయింగ్ మాష్టారు కె రాముని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బి యన్ శర్మ మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యాకమిటి ఛైర్మెన్ పి ప్రశాంతి అభినందించారు.

# నారాయణ స్కూల్ లో సంక్రాంతి శోభ

## ● సంక్రాంతి సంబరాలలో ఉత్సాహంగా గడిపిన విద్యార్థులు



**మైలవరం,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక మైలవరం నారాయణ స్కూల్ లో గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో ఎ.జి.యమ్. హరిష్ బసవరాజు పాల్గొన్నారు.స్కూల్ విద్యార్థులు సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థిని విద్యారాలు సందడి చేశారు.పాఠశాలలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పల్లెల్లో తెలుగువారి సాంప్రదాయ వాతావరణన్ని గుర్తుచే సింది.పల్లెల్లో సంక్రాంతి మోడల్స్,గాలి పటాల తయారీ,సంక్రాంతి లక్ష్మి, ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. మెహింది,భోగి పళ్లు, కొత్త ధాన్యంతో పొంగలి తయారీ,భోగిమంటలు సంప్రదాయాలు అద్దం పట్టేలా సంబరాలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ రత్నకుమారి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనే ఓ గెట్ టు గెదర్ లా ఉంటుందన్నారు.విద్యార్థులకు చదువుతోపాటు తెలుగు సంస్కృతి సంప్రదాయాల పై అవగాహన కల్పించేలా నారాయణ స్కూల్లో సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యంగా చిన్నారులు సంస్కృతి,సాంప్రదాయ దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.సంక్రాంతి పాటలకు డాన్సులు చేసి అబ్బుర పరిచారు.చిన్నారుల నృత్యాలు, హరిదాసు వేషధారణలు రంగవల్లులతో పాఠశాల్లో పండుగ వాతావరణం సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఇ- కిడ్స్ వైస్. ప్రిన్సిపాల్ ఆదిలక్ష్మి ఇ-ఛాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ మనిషా,డీన్ శామ్ సన్, ఏవొ దివ్య, స్కూల్ ఉపాధ్యాయులు,విద్యారాలు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో నేటినుంచి ముక్కోటి ఏకాదశి మహెూత్సవాలు



**పెడన,జనవరి 9 (వార్తాప్రభ) :** పట్టణంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము నందు శుక్రవారం నుండి ముక్కోటి ఏకాదశి మహెూత్సవ కార్యక్రమాలు మూడు రోజులు శుక్రవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించబడునని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమాలలో శుక్రవారం తెల్లవారుజాము నుండి స్వామి వార్ల ఉత్తర ద్వార దర్శనం అదే రోజు సాయంత్రం కళ్యాణ మహెూత్సవం తదుపరి శనివారం మహా సుదర్శన హెూమం సాయంత్రం సహస్ర దీపాలంకరణ అర్చన చతుర్వేద పారాయణం ఆదివారం స్వామివారి గ్రామోత్సవము నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు. కళ్యాణము చేయించుకోదల్చుకునేవారు 751 రూపాయలు మహా సుదర్శన హెూమామునకు 5001 రూపాయలు చెల్లించవలనని పేర్కొన్నారు. కళ్యాణమునకు హెూమానకు పూజా సామాగ్రి కమిటీ వారే ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

# ముక్కోటికి విస్తృత ఏర్పాట్లు

**కాకినాడ రూరల్,జనవరి 9 (వార్తాప్రభ) :** సర్పవరంలో కొలువై ఉన్న భవన్నారాయణ స్వామి వారి ఆలయంలో ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు దేవాదాయ శాఖ అధికారులు ఆదేశాలు ప్రకారం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు. ఎమ్మెల్యే,గ్రామస్తులు సూచనలు మేరకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.సుమారు 50 వేల మంది భక్తులు విచ్చేస్తారని అంచనా వేసినట్లు తెలిపారు. ఉదయం 5 గంటల నుండి భక్తులకు ఉత్తర ద్వార దర్శనం,స్వామి వారు,అమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లను ఏర్పాటు చేశామన్నారు. సుమారు 50మంది సేవా దళ్ కార్యకర్తలు ద్వారా చంటి పిల్లలకు పాలు, బిస్కెట్లు,మంచి నీటి సౌకర్యం,వైద్య శిబిరం పోలీసు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ ను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉచిత దర్శనంతో పాటు రూ.30, రూ.100 దర్శన టికెట్ల విడివిడిగా క్యూ లైన్స్, ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. పచ్చి పూలు,విద్యుత్ దీపాలంకరణతో సర్వాంగసుదరంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.ఉచిత ప్రసాద వితరణ దాతలుచే ఏర్పాటు చేశామన్నారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# రవీంద్ర భారతిలో అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు



**కాకినాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** జగన్నాధపురం రవీంద్ర భారతి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు సంక్రాంతి అనగా నూతన క్రాంతి సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడానికి మకర సంక్రాంతి అంటారు ఏజీఎం బి వెంకటేశ్వర్రావు అన్నారు మనకు ఒక సంస్థ కాలం అయితే దేవుళ్ళకు ఒక రోజు అయితే ఒక రోజులో పగలు అనేది ఉత్తరాయణం రాత్రి అనేది దక్షిణాయనం ఈ ఉత్తరాయణం అనేది అందుకే మనకు అంత ముఖ్యం ఈరోజు కోసం ఎదురుచూసి ఉత్తరాయణ పుణ్య గడియలలో పరమవదించారని డిఐ ఉత్తమ్ చంద్ర అన్నారు. ఈ పండుగను మూడు రోజులపాటు ఎంతో ఆనందంగా జరుపుకుంటారు. మొదటి రోజున భోగి, మకర సంక్రాంతి, మూడో రోజు కనుమ కొన్ని ప్రాంతాల్లో నాలుగో రోజునముగా జరుపుకుంటారన్నారు. ఈ మూడు రోజులు భోగి మంటలతో పొంగలి, పిండి వంటలతో పితృదేవతలు,దేవుళ్ళ పూజతో పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుందన్నారు.పాఠశాలలో చిన్నారులు వివిధ వేషధారణలో చూపర్లను ఆకట్టుకున్నారని ప్రిన్సిపాల్ కె.అరుణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి.

# ఉచిత మెగా వైద్య శిబిరం




**కంచికచర్ల,జనవరి 9 (వార్తాప్రభ) :** కంచికచర్ల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్ర హాస్పిటల్, అమరావతి కంటి ఆసుపత్రి, దుహిత దంత వైద్యశాల సంయుక్తంగా మెగా వైద్య సేవలు కంచికచర్ల పట్టణం లో గురువారం డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు హాస్పటల్ నందు నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందించడమే కంచికచర్ల లైన్స్ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని గుండె ఊపిరితిత్తులు దంతాలు మరియు కంటికి సంబంధించిన పరీక్షలు ఈ క్యాంపులో నిర్వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ యొక్క వైద్య శిబిరానికి డిస్ట్రిక్ట్ లైన్స్ క్లబ్ నాయకులు ప్రసాద్ మరియు శ్రీనివాస్ రెడ్డి విచ్చేసి నందు కు ధన్యవాదాలు తెలుపుతు ఈ మెగా మెడికల్ క్యాంపు కి ఆంధ్ర హాస్పటల్ యాజమాన్యం తమ సహాయ సహకారానికి ఎంతగానో కృషి చేసిన డాక్టర్ కామినేని అచ్యుతరావు కి ప్రత్యేక ధన్యవాదాలు ఈ క్యాంపు కి సహకరించిన సహచర మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు

# సహాయపడే మంచి మనసుకు దర్పణం ఏంజెల్ ఫౌండేషన్



**విస్సన్నపేట,జనవరి 9 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరి జీవితం స్వర్గధామం కావాలని అందరికీ సహాయపడే ఏంజెల్ ఫౌండేషన్ దినదినాభివృద్ధి చెందుతూ మరిన్ని సేవలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నాను అని ల్యాండ్ లార్డ్ టిడిపి సీనియర్ నాయకులు లయన్ డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు అన్నారు. తొలి ప్రారంభోత్సవ కార్యక్రమంలో 40 కుట్టు మిషన్లు పంపిణీ చేయడం మొట్టమొదటి రికార్డు అన్నారు. వారి సేవా కార్యక్రమాలలో భాగంగా అనాధ బాలబాలికల ఆశ్రమం వృద్ధాశ్రమం ఉచిత మెడికల్ క్యాంపులు ఉచిత కుట్టు మిషన్లు మరియు ట్రైనింగ్ ఇచ్చుట నర్సింగ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ తదితర సేవలను ఏంజెల్ ఫౌండేషన్ చైర్మన్ సిహెచ్ నాగేశ్వరరావు( బాబు) సారధ్యమయించటం హర్షించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాదుపాటి నాగమల్లేశ్వరి కోటేశ్వరరావు దంపతులు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , తెలుగు మహిళ జిల్లా కార్యనిర్వ కార్యదర్శి నాదెళ్ల నాగమణి, జిల్లా టిడిపి నాయకులు ఆకుల రాధాకృష్ణ, విస్సన్నపేట పట్టణ టిడిపి అధ్యక్షులు మర్రి బోయిన వెంకటేశ్వరరావు (చిన్నోడు) , తాతగుంట్ల గ్రామ టిడిపి సీనియర్ నాయకులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్ తదితరులు పేదలకు కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. అనంతరం జరిగిన ప్రేమ విందులో అందరూ పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా మాదల, కన్వీనర్ గా బోళ్ల ఏంపిక



మాదల, శ్రీనివాసరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు...



బోళ్ల, రవికుమార్, ప్రెస్ క్లబ్ కన్వీనర్....

**పెనుగంచిప్రోలు, జనవరి 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా మాదల,శ్రీనివాసరరావు (బి. ఆర్. కె. న్యూస్ ) కన్వీనర్ గా బోళ్ల, రవికుమార్ ( వార్త ప్రభ ) లు ఏకగ్రీవంగా ఎన్నికయినారు, గురువారం జి ఎస్ ఆర్ పంక్షన్ హాల్ నందు సీనియర్ పాత్రికేయు లు వెంకటరామయ్య అధ్యక్ష తన జరిగిన సమావేశం లో మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గా మాదల, శ్రీనివాసరరావు,కన్వీనర్ గా బోళ్ల. రవికుమార్, ఉపాధ్యాక్షులు గా కాకాని, రవిబాబు, ఏకగ్రీవంగా ఈ ఎన్ని క జరిగింది, గౌరవ అధ్యక్షులు గాబత్తుల,వెంకటరమయ్య ను సమావేశంలో అందరూ అంగీకారం తెలిపారు,ఈ కార్యక్రమంలో మండవ, లింగస్వామి, రామ్మి శెట్టి, గోపాలరావు, పులికొండ, సాంబశివ రావు యలమందల. నాగేశ్వరరావు ( నాయుడు ) తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేత



**నందిగామ,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక దేవినేని వెంకటరమణ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి నెల 9వ తేదీన గర్భిణీ స్త్రీలకు జరుగు పమ్సా ప్రోగ్రాంలో రెవెన్యూ డివిజన్ అధికారి కే బాలకృష్ణ,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం ద్వారా ఆర్డీవో కే బాలకృష్ణ సౌజన్యంతో హాస్పటల్ సిబ్బంది గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందచేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపర్డెంట్ సత్యనారాయణ,గైనకాలజిస్ట్ సీతారావమ్మ, మాధవి లత మరియు హెడ్ నర్సు సూర్యవతి తదితరులు పాల్గొన్నారు.

# వై ఎస్ జగన్ ను కలిసిన వేల్పుల దంపతులు..

## ● నేనున్నాను అని అభయమిచ్చిన జగన్....



**పెనుగంచిప్రోలు, జనవరి 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని బుధవారం సాయంత్రం వైయస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాజీ నెడ్ క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ వేల్పుల,రవికుమార్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు పెనుగంచిప్రోలు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దంపతులు గౌరవపూర్వకంగా కలిశారు.... ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి వేల్పుల దంపతులను అత్యంత ఆప్యాయంగా ఇరువురిని దగ్గరకు తీసుకొని వారితో చేతిలో చేయి వేసుకొని తన ఆశీర్వాదాలు తెలిపారు,తన ఆశీస్సులు ఎల్లప్పుడూ మీకు నిండుగా ఉంటాయని, మీకు అండగా నేనున్నానని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని పూర్తి భరోసా ఇచ్చారు..... ఈ సందర్భంగా వేల్పుల రవికుమార్,పద్మ కుమారి దంపతులు తమ పట్ల జగన్మోహన్ రెడ్డి చూపిన ప్రేమమాభినాలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి అయ్యేంతవరకు ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని ఇబ్బందులు వచ్చినా, తాము భరిస్తామని స్పష్టం చేశారు... మీరు ముఖ్యమంత్రి కావడం తప్ప మాకు వేరే కోరిక ఆలోచనలు కూడా లేవని వారు జగన్మోహన్ రెడ్డికి వివరించారు. రాష్ట్రంలో నిరుపేద వర్గాలు మొత్తం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నారని, జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి కావడం తధ్యమని వారు తెలిపారు, వైయస్ జగన్మోహన్ రెడ్డిని రవికుమార్ పద్మ కుమారి దంపతులు ఘనంగా సన్మానించి నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

# రోడ్లపై చెత్త తొలగించారు....బ్లీచింగ్ చల్లించారు

## వార్తాప్రభ కథనానికి స్పందన





**జి.కొండూరు,జనవరి 9 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామ శివారు గెయిల్ ఇండియా లిమిటెడ్ కంపెనీ సమీపంలో గడ్డమణుగు గ్రామం వెళ్లే ఆర్ అండ్ బి రహదారులపై ఉన్న చెత్తను జి.కొండూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు పర్యవేక్షణలో పూర్తిగా తొలగించారు.ఈనెల 7వ తేదీ బుధవారం వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన 'రోడ్లపైనే చెత్త...జనం అవస్థ' అనే కథనానికి పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. జి.కొండూరు నుంచి గడ్డమణుగు గ్రామం వైపు వెళ్లే రెండు వైపులా ఆర్ అండ్ బి రహదారుల పై చెత్తాచెదారాన్ని తొలగించి అనంతరం బ్లీచింగ్ చల్లించి శుభ్రపరిచారు.దీంతో రెండు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కోడి పందాలకు సిద్ధం చేసిన బరులను ట్రాక్టర్ తో ధ్వంసం చేసిన ఎస్ ఐ అర్జున్..



**పెనుగంచిప్రోలు,జనవరి 9 (వార్తాప్రభ) :** సంక్రాంతి సందర్భంగా పెనుగంచిప్రోలు గ్రామం లోమున్నేటి ఒడ్డు వున్న గార్డెన్స్, ఫంక్షన్ హాల్స్ నందు కోడిపందాలు గాని, పేకాట గాని, గుండాటా గాని మరి ఏ ఇతర అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గురువారం ఫంక్షన్ హాల్స్ గార్డెన్స్ నివాహకులకు నోటీసులు జారీ చేసిన పెనుగంచిప్రోలు ఎస్సై అర్జున్, అదేవిధంగా కోడిపందాలు నిర్వహణకు సిద్ధం చేసిన బరులను ట్రాక్టర్ తో ధ్వంసం చేసిన పెనుగంచిప్రోలు పోలీసులు.

# సంక్రాంతి సంబరాలు




**కృత్తివెన్ను,జనవరి 9 (వార్తాప్రభ) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించా రు.విద్యార్థినులు రంగురంగుల రంగవల్లులు , గొబ్బెమ్మ లతో ,ముత్యాల ముగ్గులు వేసి పండుగ వాతావరణంలో ఉల్లాసంగా గడిపారు. తరువాత వారికి బహుమతులు ప్రదానం చేశారు.జడ్జిలుగా సానా ఏడుకొండలు, ఉండి పురుషోత్తం,సత్యనారాయణ వ్యవహరించారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

హైదరాబాద్

## మాదిగ విద్యార్థి యువగర్జన కరపత్రం విడుదల చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ :జనవరి 9 (వార్తాప్రభ)** మాదిగలకు తెలంగాణ రాష్ట్రంలో 12శాతం రిజర్వేషన్ కల్పించాలని అదేవిధంగా జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని ప్రధాన డిమాండ్ తో మాదిగ విద్యార్థి మరియు మాదిగ సంఘాల ఐకాసా ఆధ్వర్యంలో ఫిబ్రవరి 2 ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో చేపట్టిన మాదిగ విద్యార్థి యువగర్జన బహిరంగ సభ కరపత్రాన్ని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి, మాదిగ రాజకీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు వక్కలగడ్డ చంద్రశేఖర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ నంద్రు నరసింహ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్,బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, దళిత ప్రజా సంఘం అధ్యక్షులు తీగల యాదగిరి,మాదిగ జేఏసీ నాయకులు బోర్ర సురేష్, అంకపాక సంపత్, కొత్తపల్లి కృష్ణ, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నూతన అధ్యక్షులుగా బాలు యాదవ్ నియామకం.





**కూకట్ పల్లి, జనవరి9 (వార్తాప్రభ):**కూకట్ పల్లి డివిజన్ 121 అధ్యక్షులుగా బాలు యాదవ్ ను డివిజన్ బిజెపి సభ్యుల అభిప్రాయం మేం కు అధ్యక్షులుగా నియమించి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాలు యాదవ్ మాట్లాడుతూ నా అధ్యక్ష పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,శేర్లింగంపల్లి బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, నరేందర్ రెడ్డి,నగేష్ సిహెచ్ మురళీకృష్ణ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మణిభూషణ్, భూపాల్ రెడ్డి,పాశం శ్రీకాంత్ యాదవ్, విజయ్, రవి కుమార్, పవన్ యాదవ్,జ్యోతి,రమేష్,క్రియాశీల సభ్యులకు, పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు చెప్తున్నా అన్నారు.డివిజన్ అధ్యక్షునిగా అందరి సహకారం తీసుకుని బాధ్యతయుతంగా పార్టీని అభివృద్ధి చేయడం కోసం కృషి చేస్తానని అన్నారు..

## నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**వరంగల్ మహబూబాబాద్ జిల్లాల పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం**

**పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి జనవరి 9 (వార్తా ప్రభ)**నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. గురువారంపాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ మహబూబాబాద్ జిల్లాలకు సంబందించిన పంచాయతీరాజ్ శాఖ అధికారులతోపాటు కాంట్రాక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతానికి కొనసాగుతున్న పనులు, ఇంకా పెండింగ్లో ఉన్న పనుల వివరాలను అధికారుల నుండిఅడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్ల పనులు ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ రోడ్ల నిర్మాణంలో ఆలస్యం జరగకుండా తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు..సీసీ రోడ్లు ప్రజలకు ప్రధాన అవసరం కావున, వీటి నిర్మాణం నాణ్యతతో ఉండాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పెండింగ్లో ఉన్న ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు..ప్రతి గ్రామానికి అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా అందించేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలని సూచించారు. పనుల నాణ్యతలో ఎలాంటి లోపం ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా జరిపే పనులు దశలవారీగా పర్యవేక్షిస్తామని, అలాంటి పనులను బదిలీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించి గడువు తీరేలోపు పనులు పూర్తి చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతంగా చేయాలని ఆమె తెలిపారు. ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలు పర్యవేక్షిస్తూ, ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు మరియు మౌలిక సదుపాయాల పనులు సకాలంలో పూర్తి చేసేలా నిరంతర సమీక్షలు జరపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ శాఖ ఉన్నత అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు, మండల అధికారులు, కాంట్రాక్టర్లు, తదితరులు, పాల్గొన్నారు.

# పోరాటాలతోనే హక్కుల సాధన!!

● కార్మికుల డిమాండ్ల సాధనకై నిరంతర అలుపెరుగని కృషి ● "సఫాయ్"వాలకు 5వేల రూపాయలు బోనస్ హర్షనీయం ● సంస్థ కోసం పని చేసే వారంతా ఒక్కటే ● ఒకే గమ్యం.. ఒకే లక్ష్యం.. ఒకే కుటుంబం.. స్లోగన్ ఎప్పుడూ మరవద్దు ● ఎట్టకేలకు సులభ్ పారిశుద్ధ్య కార్మికులను గుర్తించిన సింగరేణి ● కార్మిక నాయకులు శనిగల శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 9 (వార్తాప్రభ ప్రతినిధి)**పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని అన్నారు కార్మిక నాయకులు శనిగల శ్రీనివాస్. సులబ్ కాంప్లెక్స్ పారిశుద్ధ్య కార్మికులను గుర్తించిన సింగరేణి సంస్థ వారికి 5000 రూపాయల బోనస్ ప్రకటించిన నేపథ్యంలో కార్మిక నాయకులు శనిగల శ్రీనివాస్ వారి బృందంతో కలిసి ఆర్జీవన్ ఏరియా పర్సనల్ మేనేజర్, అకౌంట్స్ సెక్షన్ ఆఫీసర్, డిజిఎం సివిల్ అధికారులను నేరుగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ.... .కార్మికుల డిమాండ్ల సాధనకై నిరంతర అలుపెరుగని కృషి చేస్తున్నట్లు తెలిపారు. "సాఫ్ సఫాయ్"వాలకు 5వేల రూపాయలు బోనస్ హర్షనీయం అని తెలిపారు. సంస్థ కోసం పని చేసే వారంతా ఒక్కటే అని అన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం, ఉన్నత అధికారులు ఒకే గమ్యం.. ఒకే లక్ష్యం.. ఒకే కుటుంబం.. స్లోగన్ ఎప్పుడూ మరవద్దు అని అన్నారు. ఈ కృతజ్ఞత కార్యక్రమంలో శాలరీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, మనోజ్ కుమార్, కార్మికులు దామోదర్, రాజయ్య, చంటి, మల్లేశ్వరి, సతీష్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి కృపతో అభివృద్ధి, సంక్షేమం!!

● రామగుండం ప్రజల కోసం ఎంతైనా శ్రమిస్తా ● అన్ని రంగాలను మెచ్చే విధంగా తీర్చిదిద్దుతా ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 9 (వార్తాప్రభ ప్రతినిధి)**అయ్యప్ప స్వామి కృపతో అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా రామగుండం నియోజకవర్గంలో ప్రజా పాలన కొనసాగిస్తామని అన్నారు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు గురువారం గోదావరిఖని శ్రీ కోదండ రామాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు. ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించిన ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..... రామగుండం ప్రజల కోసం ఎంతైనా శ్రమిస్తా అని, అన్ని రంగాలను మెచ్చే విధంగా తీర్చిదిద్దుతా అని అన్నారు. ప్రభుత్వ అగ్ర నాయకుల సహకారంతో రామగుండం ఒక ప్రత్యేకమైన, ఆదర్శవంతమైన నియోజకవర్గంగా రూపుదిద్దుకోవడానికి అలుపెరుగని కృషి చేస్తాను అని, అలాగే తన కృషికి భగవంతుడు ఆశీస్సులు తోడవ్వాలని అన్నారు.

# పండగ పూట జాగ్రత్త!!

● ఊర్లకెళ్తే ఇంట్లో నగదు, బంగారం ఉంచవద్దు ● సంబంధిత పోలీస్ స్టేషన్లకు వివరాలు తెలపండి ● వెహికల్స్ ఆరుబయట పెట్టవద్దు ● ఊరెళ్తున్న విషయాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో పంచుకోవద్దు ● బి కేర్ ఫుల్ దొంగల పట్ల రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 9 (వార్తాప్రభ ప్రతినిధి)** పండగ పూట జాగ్రత్త అని ప్రజలకు ప్రకటనలో పలు జాగ్రత్తల వివరాలను వెల్లడించారు రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.శ్రీనివాస్. సంక్రాంతి పండుగ సందర్భంగా ఊర్లకెళ్ళిన, విహారయాత్రలకు వెళ్లిన ఇంట్లో నగదు, బంగారం ఉంచవద్దు అని తెలిపారు. ఆ విషయాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో వివరాలు తెలపగలరని, ఊరెళ్తున్న విషయాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సోషల్ మీడియాలో పంచుకోవద్దు అని సూచించారు. వెహికల్స్ ఆరుబయట పెట్టవద్దు అని ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలని సూచించారు. కాలనీలలో అనుమానాస్పదంగా, గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి, సమాచారం అందించాలి అని పేర్కొన్నారు. దొంగల పట్ల బీ కేర్ ఫుల్ అని హెచ్చరించారు.

# ప్రజల మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తాం

**కార్పొరేటర్ ఉప్పాల పాటి శ్రీకాంత్ కలిసి ఎమ్మెల్యే గాంధీ పలు సిసి రోడ్లకు శంకుస్థాపన**



**శేరిలింగంపల్లి,జనవరి 9 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, హెచ్ఎంటి స్వర్ణపూరి కాలనీ,కృషి నగర్ కాలనీ లో రూ.112.00 లక్షల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం మరియు కాలనీ ల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 3 కోట్ల రూపాయల లక్షల రూపాయల తో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినదని, దానిలో భాగంగా మియాపూర్ డివిజన్ లో 112 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీల వాసులకు ఉపశమనం లభించింది అని,మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ అన్నారు. సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.అదేవిధంగా మియాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ గురువారం సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాల సంతోషకరం అని అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని,సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని,ప్రజలకు ట్రాఫిక్ రహిత,సుఖవంతమైన,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని,అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని పీఏసీ చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది.పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పీఏసీ చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది,ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని పైన పేర్కొన్న సీసీరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేయడం జరిగినది అని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,కాలనీ వాసులు,కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జర్నలిస్టు సంఘాల రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

● మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్



**తొర్రూర్ జనవరి 9 (వార్తా ప్రభ)** హైదరాబాదులో జరిగే జర్నలిస్ట్ యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్ పిలుపునిచ్చారు , ఏ బి సి డి వర్గీకరణకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఫిబ్రవరి7 చేపట్టబోయే వేల గొంతులు లక్ష డప్పుల దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతంకై ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమని తెలిపారు. శుక్రవారం 10 గంటలకు జర్నలిస్ట్ యునిన్ ల రౌండ్ టేబుల్ సమావేశం హైదరాబాదులో జరిగే మాదిగ జర్నలిస్టు యూనియన్ రౌండ్ టేబుల్ సమావేశాన్నీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి జర్నలిస్టు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరగనున్నట్లు తెలియజేశారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహా జన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ మాదిగ జర్నలిస్ట్ యూనియన్ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో పంతం సురేందర్ మిడతపల్లి సురేందర్ వెంకన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ కాస్ట్ ఫారెస్ట్ ల్యాండ్ పరిశీలన!!

**సింగరేణిలో అటవీ ప్రధాన సంరక్షణ అధికారి తనిఖీ**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 9 (వార్తాప్రభ ప్రతినిధి)**మేడిపల్లి ఓపెన్ కాస్ట్ 4 ఫారెస్ట్ ల్యాండ్ పరిశీలన చేశారు ప్రభుత్వ అటవీ ప్రధాన సంరక్షణ అధికారి బి.ప్రభాకర్. ఈ అధికారిని సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం మేడిపల్లి ఓపెన్ కాస్ట్4 సందర్శన చేసి 650 హెక్టార్ల విస్తీర్ణంకు సంబంధించిన మ్యాపులను పరిశీలించారు.. ఫారెస్ట్ ల్యాండుకు కేటాయించిన స్థలంలో అటవిని విస్తారంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలో పలు సూచనలను సింగరేణి అధికారులకు సూచించారు. ఈ పరిశీలన సమయంలో సింగరేణి ఎస్ఓ టు జిఎం, ఎస్టేట్ డీజీఎం, ఎన్విరాన్మెంట్ అధికారి, ఫారెస్ట్ ఆఫీసర్, ఎస్టేట్ మేనేజర్ ఉన్నారు.

## డివిజన్ అభివృద్ధికి శాయశక్తుల కృషి

**కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్**
**రూ. 22 లక్షల వ్యయం తో జరుగుతున్న ఆర్ సీ సీ పైప్ లైన్ పనులను పరిశీలించిన కార్పొరేటర్**



**మల్కాజిగిరి :జనవరి 9 (వార్తాప్రభ)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని బస్తీలు, కాలనీలను ఓ ప్రణాళికబద్ధంగా డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ 141 డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఐఎన్ నగర్ కాలనీలో రూ. 22 లక్షల వ్యయంతో జరుగుతున్న ఆర్ సీసీ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్ లో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఈ దివ్య జ్యోతి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు బైరు అనిల్ కుమార్, నర్సింగరావు, నగేష్ గౌడ్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో....... గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుందాం

**బిజెపి శ్రేణులకు రాష్ట్ర నేత రవికుమార్ యాదవ్ దశ నిర్దేశం**



**శేరిలింగంపల్లి,జనవరి 9 (వార్తాప్రభ):**భారతీయ జనతా పార్టీ పటిష్టత కోసం,రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా,సంస్థగతంగా పార్టీ తీసుకున్న నిర్ణయాలలో భాగంగా నియోజకవర్గంలో డివిజన్ లో వారిగా కొత్తవారికి అధ్యక్ష బాధ్యతలు అప్పగించి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పాటిష్టత దృష్టిలో పెట్టుకొని పార్టీ కొత్త వారిని అధ్యక్షులుగా నియమించింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఆల్విన్ కాలనీ,పాపిరెడ్డి నగర్,మియాపూర్,లింగంపల్లి, గచ్చిబౌలి,వివేకానంద నగర్,హఫీజ్ పేట్,చందానగర్ డివిజన్లకు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు మరియు పార్టీ సీనియర్ నాయకుల సహకారంతో కొత్తవారిని డివిజన్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది.అధ్యక్షులుగా బాధ్యతలు తీసుకున్న ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి పార్టీకి విధేయుడుగా ఉంటూ డివిజన్ సమస్యలపై దృష్టి సాధించి పేద ప్రజలకు సేవ చేయిస్తూ సంస్థాగతంగా పార్టీని కూడా ముందుకు తీసుకెళ్లాలని రవి కుమార్ యాదవ్ సూచిస్తూ గ్రూపు రాజకీయాలకు లేకుండా అందరితో కలగొలుపుగా ఉంటూ ముందుకు సాగాలని ఆలయాపన చేస్తూ పార్టీకి చెడు పేరు తీసుకొచ్చేవారు ముందుకు రావద్దని సూచించారు. మిగతా డివిజన్ అధ్యక్షుల పేర్లు అతి త్వరలో తెలియజేస్తామని తెలిపారు.కొత్తగా నియమింపబడ్డ డివిజన్ అధ్యక్షులుమియాపూర్ డివిజన్ – ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్,హాఫీజ్ పేట్ జితేందర్,ఆల్విన్ కాలనీ– ఎత్తరి రమేష్,వివేకానంద నగర్ డివిజన్– డాక్టర్ వంశీ రెడ్డి,పాపి రెడ్డి నగర్– బాలు యాదవ్,లింగంపల్లి– కిషోర్ ముదిరాజ్,గచ్చిబౌలి– శివ సింగ్,చందానగర్ –శ్రీనివాస్ రెడ్డి గా నియమింపబడ్డారు.ఈ కార్యక్రమంలో గుండె గణేష్ ముదిరాజ్,రాము,సురేష్,మల్లేష్ రవి కాంత్,పవన్ యాదవ్, ముఖేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## ఏది పుణ్యం... ఏది పాపం ?

అవును పుణ్యానికి పాపానికి మధ్య తేడా ఏంటి. గీత ఎక్కడ. విభజన చేసేది ఎవరు అసలు పుణ్యాత్ములకు మంచి జరుగుతుందని చెబుతున్నది ఎవరు. ఇలా చెప్పుకుంటూ పోతే ఇదంతా వేదాంతం. అయితే ఈ వేదాంతానికి ఒక దారి ఉంది అదే ఆధ్యాత్మిక మార్గం. దాని కోసమే గుళ్ళూ గోపురాలు ఉండేవి. అక్కడకు పోతే పుణ్యం వస్తుందని భక్తులు భావిస్తారు అది కూడా పుణ్య దినాలలో వెళ్తే ఇంకా బోలెడు పుణ్యం దక్కుతుందని ఆశిస్తారు. అలా పండుగ దినాలలో ఇతర విశేషాలలో అక్కడికి వెళ్ళే భక్తులకు పుణ్యానికి బదులు నరకం కనిపిస్తోంది. ఆ మీదట వారి అదృష్టం బాగుంటే తిరిగి వస్తున్నారు. లేకుండా అటు నుంచి అటే పరలోకానికి ప్రయాణ కట్టేస్తున్నారు. తిరుపతిలో టోకెన్ల జారీ కోసం వందల వేల సంఖ్యలో భక్తులు క్యూ లైన్లు కడుతున్నారు. వారిని ఒక చోట ఉంచి ఒక్కసారిగా గేట్లు తీస్తున్నారు. ఆ ఆత్రంలో ఆరాటంలో రద్దీలో బీభత్సమైన తొక్కిసలాట జరిగి చాలా మంది ఉసురు పోతోంది. అలా ఉసురుపోతున్న వారంతా పుణ్యం కోసం వచ్చిన వారే. మరి వారు ఏమి పాపం చేశారని ఈ అకాల మరణాలు ఈ అర్ధాంతరపు చావులు అంటే జవాబు చెప్పేవారు ఎవరు. ఎక్కడికి వెళ్ళినా మన ప్రాణాలకు గ్యారంటీ ఉందా అని అనుకోవాల్సిన రోజులకు అంతా వచ్చేశారు. మరీ ముఖ్యంగా రద్దీ ప్రాంతాలకు వెళ్ళినపుడు ఎవరి భద్రత వారే చూసుకోవాలి సుమీ అని ఇటీవల జరుగుతున్న సంఘటలు రుజువు చేస్తున్నాయి. ఇవి గతంలోనూ జరిగాయి ఇపుడు వరసబెట్టి జరుగుతున్నాయి కాబట్టే ఈ చర్చ. అపుడేపుడో పుష్కరాలకు తొలి రోజే అదే ముహూర్తంలో స్నానం చేస్తే పుణ్యం అన్నారట పెద్దలు. అంతే పోలోమని వేలాది జనం వెళ్లారు. అందులో తొక్కిసలాట జరిగి ఏకంగా 29 మంది మరణించారు. దాని తరువాత నాయకుల రాజకీయ సభలలోనూ ఇదే రకంగా తొక్కిసలాటలు మరణాలు. మరి ఇదంతా ఎందుకు ఎవరి కోసం దేనికి అని ఆలోచించుకోకుండా మళ్లీ ఇలాగే జరుగుతూ పోవడంతో ఈ పాపం ఎవరిది అన్న ప్రశ్న ఉదయిస్తోంది. ఎవరినీ ఇంటి నుంచి ఎవరూ తీసుకుపోవడం లేదు. వారికి వారే వెళ్తున్నారు. అంటే ఆ విధంగా వారి బుద్ధిపూర్వకంగా వెళుతున్నారు కాబట్టి జాగ్రత్తలు పాటించడంలో వారిదే బాధ్యత అని ఒక వాదన ఉంది. అలా కాదు వారు వెళ్ళే చోటున సరైన భద్రతా ఏర్పాట్లు చేయడంలేదు కాబట్టి ఇలా జరుగుతోంది కాబట్టి నిర్వాహకులదే తప్పు అన్నది మరో వాదన. నిజానికి ఇవన్నీ నిజాలే. అలాగే పూర్తి స్థాయి నిజాలా అంటే పాక్షికంగానే అని చెప్పాలి. ఎందుకంటే రెండు చేతులూ కలిస్తేనే చప్పట్లు. అలా అక్కడ కార్యక్రమం ఉంది కాబట్టి వీరు వెళ్తున్నారు. ఇక వీరు వచ్చిన చోటున సరైన ఏర్పాట్లు చేయలేదు కాబట్టే తొక్కిసలాట. అందువల్ల రెండు వైపులా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. ఇక తిరుపతిలో అన్నీ ఆన్ లైన్ చేసిన వారు ఈ టోకెన్లను మాత్రం ఎందుకు చేయడం లేదు అన్న ప్రశ్న వస్తోంది. అలా చేస్తే ఈ క్యూ లైన్లూ తొక్కిసలాటలు చావులు ఇవన్నీ తప్పుతాయి కదా అని అంటున్నారు. ఏడు కొండల వాడు కోట్లకు అధిపతి. అక్కడ వేలల్లో సిబ్బంది ఉన్నారు. అక్కడ భద్రత విషయంలో పొరపాట్లు జరగకుండా చూసుకోలేరా అంటే అవును చూసుకోవాలి. కానీ ప్రతీ రోజూ జరిగిన తంతే కదా అని అలసత్వం, నిర్లక్ష్యం ఉంటాయి. ఇలాంటి ఉదాశీనత తోనే నిండు ప్రాణాలు పోతూంటాయి. పోయిన ప్రాణానికి నష్ట పరిహారం ఎటూ ఉంటుంది అని కూడా భావిచేవారూ ఉన్నారు. ఏది ఏమైనా ఒక ప్రాణం పోగొట్టే హక్కు ఎవరికీ లేదు ఆఖరుకు ఆ ప్రాణికి కూడా లేదు. ఈ విషయంలో అంతా ఆలోచించుకోవాలి. పాపాల భైరవుడికి ఒకరిని వెతికి సంఘటనకు బాధ్యులను చేసి చేతులు దులుపుకోవడం కాదు అసలు ఇలాంటివి ఫ్యూచర్ లో జరగకుండా ఏమి చేయాలో ఆలోచించాలి. పుణ్యాలు పాపాల అకౌంట్లు ఆ పరమాత్ముడు చూసుకుంటాడు కానీ ఆయన పేరు మీద హోదాలు అనుభవిస్తూ బుగ్గ కార్లలో తిరిగేవారు అంతరాత్మను నమ్ముకుని పనిచేస్తే అన్నీ బాగుంటాయి.

## సంక్రాంతి తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక

### గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



**ఇబ్రహీంపట్నం జనవరి 09(వార్తా ప్రభ ప్రతినిధి):-** సంక్రాంతి పండుగ అంటేనే తెలుగువారి సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ ఎలమందరావు. గుంటూరు ఆక్స్ఫర్డ్ పాఠశాలలో గురువారం నాడు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్ ధరణికోట విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తెలుగువారి సాంప్రదాయం సంస్కృతి వేషధారణలు ధరించారు. భోగి మంటలు, చెరుకు గడలు, గొబ్బెమ్మలతో పాఠశాల ఆవరణ సంక్రాంతి సాంప్రదాయం ఉట్టి పడేలాగా ప్రత్యేకతలు సంతరించుకుంది. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అమ్మవారి అలంకరణలో ఉన్న విద్యార్థిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బామ్మ సూక్తులు




అన్ని చోట్ల మౌనము
పనికిరాదు సతతము
విప్పాలి నోరు ఇక
జరిగితే అన్యాయము
ఉదయము లేని రోజు
హృదయము లేని మనిషి
కానలేము మహిలో
యోచింపుము మదిలో
పొదుపు చేయని ఊరు
అదుపు ఉండని నోరు
అభివృద్ధికి దూరము
అక్షరాల సత్యము
తవ్వరాదు గోతులు
వద్దు వట్టి నీతులు
చేతలే అవసరము
ఆదర్శము ముఖ్యము

**గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,9966414580

# ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన పువ్వాడి





**కనిగిరి జనవరి 9 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్రన్న యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మెగా క్రికెట్ టోర్నమెంటును గురువారం పామూరు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ప్రారంభించారు.మొదటి బహుమతి టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్ రావు 50, 116, ద్వితీయ బహుమతి ఎల్ ఎన్ పురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు 35,116, తృతీయ బహుమతి శ్రీ బాలాజీ జ్యువెలర్స్ ప్రోప్రైటర్ అల్లు శ్రీనివాసులు 20,116 రూపాయలు, స్పోర్ట్స్ కిట్ ను ప్రముఖ వ్యాపారవేత్త యారవ శ్రీనివాసులు, టోర్నమెంట్ షీల్డ్ షేక్ ఖాజా రహంతుల్లా, ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ షీల్డ్ ఆర్ఆర్ రఫీ, మ్యాన్ ఆఫ్ ది సీరియస్ మోబినా మౌలాలి బహుమతులను ప్రకటించారు. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో యారవ శ్రీనివాసులు, దేవరపు మాల్యాద్రి, షేక్ ఖాజా రహమతుల్లా, పందిటి హరీష్, మెంటా నరసింహారావు, జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు యలమందల రహీముల్లా, జనసేన మండల నాయకులు షేక్ సందాని, తదితర టిడిపి శ్రేణులు, క్రికెట్ టీమ్స్ పాల్గొన్నారు.

# "12వ తేదీన కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉపకార వేతన ప్రదానోత్సవం "

### ■ కౌండన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ




**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ 19 వ ఉపకార వేతన ప్రదానోత్సవం ను ఈ నెల 12వ తేదీ ఆదివారం గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, వెనిగండ్ల గ్రామ శివారులో గల కౌండిన్య ఐఏఎస్ అకాడమీ భవనంలో నిర్వహిస్తున్నట్లు కౌండిన్య ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ,చైర్మన్ డాక్టర్ ఇ.వి.నారాయణ తెలిపారు. బ్రాడీపేట లోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు . రెండు తెలుగు రాష్ట్రాలలో 10వ తరగతి నుండి పిహెచ్.డి వరకు ప్రతిభ గల 555మంది పేద, మధ్యతరగతి విద్యార్థినీ విద్యార్థులకు 22 లక్షల రూపాయల ఉపకార వేతనాలను అందిస్తున్నామన్నారు. కౌండిన్య ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రారంభం నుండి ఇప్పటి వరకు 7 వేలమంది విద్యార్థులకు 2 కోట్ల 10లక్షల రూపాయలను ఉపకార వేతనంగా అందించడం జరిగిందన్నారు. పేద ,మధ్యతరగతి యువతకు ఉపకార వేతనాలు అందించడమే కాకుండా కౌండిన్య ఐఏఎస్ అకాడమీ ద్వారా సొంత భవనం నిర్మించి సకల సదుపాయాలతో బ్యాంకింగ్ ,గ్రూప్స్ సహా అన్ని రకాల పోటీ పరీక్షలను అత్యల్ప ఫీజులతో విశేష అనుభవంగాల అత్యుత్తమ అధ్యాపకులతో ఆ అత్యాధునిక పద్ధతిలో శిక్షణ ఇస్తున్నామన్నారు .పేద, మధ్యతరగతి విద్యార్థులు కులమతాలకతీతంగా వారి తెలివితేటలు, మేధాశక్తిని ఉపయోగించి మంచి ఉద్యోగాలు సాధించడం ద్వారా రాష్ట్రంలో పేదరికంను నిర్మూలించాలి అన్నదే తమ సంస్థల లక్ష్యమన్నారు .ఈనెల 12న నిర్వహించే ఉపకార వేతన ప్రదాన ఉత్సవ సభలో ముఖ్యఅతిథిగా జస్టిస్ అమర్నాథ్ గౌడ్ పాల్గొంటారన్నారు. విశిష్ట అతిథులుగా విశ్రాంత ఐఏఎస్ అధికారి పడమటి సుందర్ కుమార్, విశ్రాంత డీజీపి అత్తిలి సుధాకర్ ,విశ్రాంతి ఐ జి జక్కం శెట్టి సత్యనారాయణ, టొబాకో బోర్డ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ,పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, ఐఆర్ఎస్ అధికారులు సూదగాని రవిశంకర్ నారాయణ ,ముల్లపూడి సమత ,ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉప్పాల వెంకట్రామయ్య ,గ్రీన్ సోల్ పవర్ సిస్టమ్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, జెట్టి శివరాం ప్రసాద్ ,ప్రముఖ ఆడిటర్ నందూరి ఆనందకృష్ణ తదితరులు పాల్గొంటున్నారు. ట్రస్ట్ ల సభ్యులు , విరాళ దాతలు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరు కావాలని డాక్టర్ ఇ.వి. నారాయణ కోరారు.

# ఎండాకాలంలో కొండ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు త్రాగునీటి సరఫరాలో లోటు లేకుండా ప్రణాళికను సిద్ధం చేయండి

### ● విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్త ప్రభ ప్రతినిధి)** ఎండాకాలంలో త్రాగునీటి సరఫరా లో ప్రజలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా త్రాగునీటిని సరఫరా చేసేటట్టు ప్రణాళికలను సిద్ధం చేస్తూ దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా దుర్గా ఘాట్, గాంధీ మున్సిపల్ హై స్కూల్, బందర్ రోడ్, ప్రాంతాలని పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాబోవు ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి సరఫరా లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అధికారులందరూ ముఖ్యంగా స్థానిక కార్పొరేటర్లు, ఏమినిటీల తో మాట్లాడి ఆ ప్రాంతం కి తగ్గట్టు ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. గాంధీ మున్సిపల్ హై స్కూల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించారు. అన్నా క్యాంటీన్లను నోడల్ ఆఫీసర్లు అందరూ ప్రతి రోజు నిత్యం పర్యవేక్షిస్తూ ఎటువంటి అసౌకర్యం పారిశుధ్య నిర్వహణలో లోపం లేకుండా చూసుకోవాలి అన్నారు. అన్న క్యాంటీన్లో మరుగుదొడ్ల నిర్వహణ త్రాగునీటి మరియు వాడుక నీటి సరఫరా లో ఎటువంటి అంతరాయం లేకుండా చూసుకోవాలని అన్నారు.దుర్గ ఘాట్ వద్ద ఉన్న టాయిలెట్లను పరిశీలించి, ఆ ప్రదేశంలో నిత్యం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కాబట్టి తగు జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు.తదుపరి గాంధీజి మున్సిపల్ హై స్కూల్ వాటర్ ట్యాంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్లను పరిశీలించారు నిత్యం నగరంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను అధికారులు పర్యవేక్షిస్తూ పరిశుభ్రంగా ఉంచుతూ నిరంతర పర్యవేక్షణలో ఎటువంటి మరమ్మతులు లేకుండా చూసుకోవాలని అన్నారు.నగరంలో ఉన్న రోడ్లలో పాట్ హోల్స్ వద్ద వేసే ప్యాచ్ వర్క్ లలో నాణ్యత ప్రమాణాలతో వేయాలని రోడ్డుతో సరి సమానంగా ఉండేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ ఇంజనీర్ ఆర్ శ్రీనాథ్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సూపరిండెంటింగ్ ఇంజనీర్లు పి సత్యనారాయణ, పి సత్యకుమారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి, సానిటరీ సూపర్వైజర్లు, సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు

# అమరావతి మెట్రో రైల్ ప్రాజెక్టు.. మొత్తం 33 స్టేషన్లు.. వివరాలు ఇవే!




**పెనమలూరు జనవరి 9 (వార్తాప్రభ)** ఫేజ్-1 కింద మొత్తం 38.4 కిలోమీటర్ల మేర మెట్రో అందుబాటులోకి రానుంది. కారిడార్- 1ఏలో గన్నవరం నుంచి పీఎన్బీఎస్ ఉంటుంది. దీంట్లో 22 స్టేషన్లు ఉండనున్నాయి. కారిడార్-2 బీలో పెనమలూరు నుంచి పీఎన్బీఎస్ వరకు 11 స్టేషన్లు ఉండనున్నాయి.

**కారిడార్- 1ఏలో.**.కారిడార్- 1ఏ గన్నవరం నుండి పీఎన్బీఎస్ వరకు ఉంటుంది. దీంట్లో గన్నవరం బస్టాండ్, యోగాశ్రమం, విమానాశ్రయం, కేసరపల్లె, వేల్పూరు, గూడవలి, శ్రీ చైతన్య కళాశాల, నిడమనూరు రైల్వేస్టేషన్, ఎనికెపాడు, ఎంబిటి సెంటర్, ప్రసాదంపాడు, రామవరప్పాడు రింగ్, గుణదల, పడవలరేవు, సీతారామపురం ఎస్.సి. బీసెంట్ రోడ్, రైల్వే స్టేషన్ తూర్పు, రైల్వే స్టేషన్ సౌత్ స్టేషన్లు ఉండనున్నాయి.

**కారిడార్-2బీలో**..కారిడార్-2 బీ పీఎన్బీఎస్ నుండి పెనమలూరు వరకు ఉంటుంది. దీంట్లో పీఎన్బీఎస్, విక్టోరియా జూబ్లీ మ్యూజియం, మున్సిపల్ స్టేడియం, టిక్కిల్ రోడ్, బెంజ్ సర్కిల్, ఆటో నగర్, అశోక్ నగర్, కృష్ణ నగర్, కానూరు సెంటర్, తాడిగడప, పోరంకితో సహా 11 స్టేషన్లు ఉన్నాయి. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ డీపీఆర్ను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది.మొదటి దశలో.. 1ఏ కారిడార్లో భాగంగా.. గన్నవరం నుంచి పండిట్ నెహ్రూ బస్టాండ్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. 1బీలో భాగంగా.. పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి పెనమలూరు వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 38.40 కిలోమీటర్లు ఉంటుంది. దీనికి అంచనా వ్యయం రూ.11,009 కోట్లు ఉంది. ఇందులో భూసేకరణ ఖర్చు రూ.1,152 కోట్లు. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించనుంది. రెండో దశలో పండిట్ నెహ్రూ బస్టాండ్ నుంచి అమరావతి.. రిజర్వాయర్ స్టేషన్ వరకు నిర్మాణం చేపట్టనున్నారు. మొత్తం దూరం 27.75 కిలోమీటర్లు ఉంటుంది.

**రూ.50 కోట్లు కేటాయింపు..**
అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ను ట్రాక్లో పెట్టేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. 2024-25 వార్షిక బడ్జెట్లో ఆ సంస్థకు రూ.50 కోట్లు కేటాయించింది. భూ సేకరణ పనులకు ఈ నిధులు వినియోగించనున్నారు. కూటమి ప్రభుత్వం విజయవాడ, విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టులకు అయ్యే మొత్తం ఖర్చును దశల వారీగా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. చంద్రబాబు ప్రధాని మోదీకి లేఖ రాసి మెట్రో ప్రాజెక్టులకు సహకరించాలని కోరారు.

# లుంబిని విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### జంగమదేవర గంగిరెద్దుల బుడబుక్కల వేశాలతో విద్యార్థులు





**చేజర్ల జనవరి 09 (వార్తాప్రభ)** లుంబిని విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు గురువారం నిర్వహించడం జరిగింది.ఆ వేడుకల్లో విద్యార్థులు హరిదాసు జంగమదేవర గంగిరెద్దుల బుడబుక్కల వేషాలతో విద్యార్థులు అందరినీ అలరించారు.పల్లె వాతావరణం ఉట్టి పడే విధంగా పూరి గుడిసెలు రంగవల్లులు గొబ్బెమ్మల పాటలతో బాలికలు నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.రంగవల్లులు లలో పాల్గొన్న బాలికలకు లుంబిని పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు.భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా విద్యార్థులు పలు వేషధారణలు వేసి సాంప్రదాయ విలువలు అందరం పాటించాలని ఈ సంధర్భంగా కనువిందు చేసారు.లుంబిని విద్యాలయ కరస్పాండెంట్ బి.రమేష్ చేజర్ల మండల ప్రజలకు మరియు తమ పాఠశాల ఉపాధ్యాయుల కు ఉపాధ్యాయేతర సిబ్బందికి తల్లిదండ్రులకు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తిరుపతి అనూహ్య దుర్ఘటన ఎంతో బాధాకరం

### ఆవేదన వ్యక్తం చేసిన 49 వ,డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్



**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ నేపథ్యంలో తిరుపతిలో అపశృతి చోటు చేసుకోవడం బాధాకరమని 49వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్డీఏ కార్యాలయంలో కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తిరుపతి చరిత్రలో ఎన్నడూ జరగని ఘోర ప్రమాదం జరిగిందన్నారు. పండుగ వేళ ఇలాంటి విషాదకర ఘటనలపై చింతిస్తున్నామని భారతీయ జనతా పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భవిష్యత్తులో ఇటువంటి దుర్ఘటనలు జరగకుండా చర్యల్లో విఫలమైన అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆదేశించారు. ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కార్పొరేటర్ గుడివాడ నరేంద్ర రాఘవ, బిజెపి నాయకులు పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం ఎంపీడీఓ షాలెట్



**సంగం, జనవరి 09 (వార్తాప్రభ):** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలంలోని వెలుగు కార్యాలయం లో కిశోర వికాసం మండల స్థాయి శిక్షణా తరగతులు నిర్వహించిన ఐసీడీఎస్ సూపర్వైజర్లు పద్మావతి, రమాదేవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీఓ షాలెట్ , సిడీపీఓ సునీలత ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న లింగ వివక్షత, వయసు బేధాలు లేకుండా మహిళలపై జరుగుతున్న లైంగిక వేధింపులు ఎలా రక్షణ పొందాలి మనల్ని మనం ఎలా ఆత్మ రక్షణ కల్పించుకోవాలి అలాగే ప్రస్తుతం ఉన్న జీవన విధానంలో మనం ఎటువంటి పోషక ఆహారం తీసుకోవాలి అలాగే బాల్య వివాహాల రహిత రాష్ట్రమే ప్రభుత్వ లక్ష్యం మని దీనికి అనుగుణంగా మనందరం నడుంబిగించి బాల్య వివాహాలు జరగకుండా చూసుకోవాలని వారు అన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు శివకుమార్ కి ఘన సన్మానం



**అనుమసముద్రంపేట జనవరి 9 (వార్తాప్రభ)** పేట మండలం లోని గుంపర్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చిన్నాబత్తిన శివకుమార్ ను గురువారం ఘనంగా సన్మానించారు.2024 సంవత్సరం యందు 22 క్యాజువల్ లీవులు గాను ఒక్కటి కూడా వాడుకోకుండా పూర్తి 22 క్యాజువల్ లీవులు మిగిల్చినందుకు ఉపాధ్యాయు డు చిన్నాబత్తిన శివకుమార్ కు అభినందనలు తెలియజేస్తు మండల విద్యాశాఖాధికారి ఎమ్.జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతులూరయ్య షాలువాతో సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో తొక్కిసలాట ఘటన చోటుచేసుకొని భక్తులు మరణించడం చాలా బాధాకరం

## -దేవాదాయశాఖ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒక్క సినిమా ఫంక్షన్ కి మంత్రులు కలెక్టర్ అధికారులు రివ్యూ చేసుకుంటారు మరి ఇంత పెద్ద పండుగకు రివ్యూ చేసుకోరా?రివ్యూ చేసి సరైన ఏర్పాట్లు చేయరా? భక్తులకు కనీస ఏర్పాట్లు చేయరా? అంటూ మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రభుత్వం పాలకులపై ప్రశ్నలు సంధించారు.రాష్ట్ర చరిత్రలో తిరుమల తిరుపతి దేవస్థానంలో గతంలో ఎప్పుడు ఇలాంటి సంఘటన జరగలేదనిఈ ఘటన పూర్తిగా కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యం, భక్తుల మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని ఆయన అన్నారు.భక్తుల మరణాలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి పాపం తగలదా ?ముక్కోటి ఏకాదశి ప్రతి సంవత్సరం జరిగే కార్యక్రమం కనీస ఏర్పాట్లు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి పాలకమండలి, టిటిడి అధికారులు నిర్లక్ష్యం వహించారని గురువారం ఆయన విడుదల చేసిన ఓ ప్రకటన లో ఆరోపించారు.ఆరుగురు పైగా భక్తులు మరణించారు, దాదాపు నలభై మంది భక్తులు హాస్పటల్ లో చికిత్స చేయించుకుంటున్నారుఈ ఘటనకు రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి పాలకమండలి, టిటిడి అధికారులు పూర్తిగా బాధ్యత వహించాలన్నారు.గత వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఇలాంటి సంఘటన ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఇలాంటి సంఘటన చోటు చేసుకుందని తన ప్రకటనలో పేర్కొన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానంలో చేసే ఏర్పాట్లలో చాలా లోటు పాట్లు ఉన్నాయివైకుంఠ ద్వారా దర్శనం టోకెన్లు జారీ చేసే కేంద్రాలలో ఉదయం నుంచి ఉన్న భక్తులకు కనీసం మంచి నీళ్లు గాని ఇవ్వలేదు, కనీస ఏర్పాట్లు కూడా చేయలేదన్నారు.ఉదయం నుంచి భక్తులను లైన్లో ఉంచి సాయంత్రం ఒక్కసారిగా గేట్లు తీసి లోపలికి పంపించాడంతో ఇటువంటి ఘటన చోటు చేసుకున్నా.....ప్రభుత్వం గాని, అధికారులు గాని, పోలీస్ వ్యవస్థ గాని సామాన్య ప్రజలకు సరైన పాలన అందించడం లేదనడానికి తిరుపతిలో జరిగిన దుర్ఘటనే నిదర్శనమన్నారు.కేవలం కక్షపూరితంగా ఈ రాష్ట్రంలో ఉన్న వైసిపి నాయకుల మీద రాజకీయ కక్ష తీర్చుకోవడానికే కూటమి ప్రభుత్వం పరిపాలన చేస్తుందనిదేవా దాయశాఖ మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ఉద్యోగులు చిత్తశుద్ధితో పనిచేయాలి.

● నగరంలో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాం..... కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు.



**మచిలిపట్నం జనవరి 9 (వార్తాప్రభ)**మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, సిహెచ్ వి వి ఎస్ బాపిరాజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. దీనిలో భాగంగా మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45 వడివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ డివిజన్ శానిటేషన్, సచివాలయ సిబ్బంది తో కలిసి డివిజన్ లో ప్రజలతో మాట్లాడుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి నగర కార్పొరేషన్ మున్సిపల్ కమిషనర్ బాపిరాజు మాట్లాడుతూ. 45వ డివిజన్ ప్రజల సూచనల మేరకు అప్రోచ్లు, కల్వర్టర్లు, డ్రైనేజీ సమస్య ఉందని, ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తాము అని అన్నారు. డివిజన్ పర్యటనలో భాగంగా మంచినీటి పైపులైన్ల లీకేజీ సమస్య ను గుర్తించామని మంచినీటి లీకేజీ ల సమస్యను వెంటనే పరిష్కరించమని క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మీడియాతో మాట్లాడుతూ గత వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో మచిలీపట్నంలో శానిటేషన్ పూర్తిగా స్తంభించిపోయిందని, శానిటేషన్ కు అవసరమైన పరికరాలను మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి వైసీపీ నాయకులు అందించడంలో కూడా పూర్తిగా విఫలమయ్యారు అని విమర్శించారు. సుమారు 40 లక్షల విలువచేసే జెసిబి ని, తడి చెత్త, పొడి చెత్త ఎత్తుకునే డబ్బాలు, ఇళ్ల వద్దకు వచ్చి చెత్త తీసుకునేందుకు తోపుడు బళ్ళు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీ ద్వారా కొనుగోలు చేసి శానిటేషన్ కి నగరంలో ఇబ్బంది లేకుండా మంత్రి కొల్లు రవీంద్ర చూస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, పి. వి. ఫణి కుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గంజాల రవికుమార్, డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, కొనకళ్ళ భాను తో పాటుగా మూడో డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, చిన్నం సురేష్, 50 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి, పడమట నాగరాజు, 45వ డివిజన్ శానిటేషన్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం దార్శనికతకు నిదర్శనం ఆర్టీజీఎస్

● క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి డాటా ఎంతో ముఖ్యం ● ప్రభుత్వ పనితీరులో ఆర్టీజీ సహకారం ఎంతో అవసరం ● పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్





**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపు, దార్శనికతకు రియల్ టైమ్ గవర్నెన్స్ ఒక నిదర్శనమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. టెక్నాలజీలో పాలన కొత్త పుంతలు తొక్కించగలమని ఆర్టీజీఎస్ ద్వారా సీఎం నిరూపించారని తెలిపారు. గురువారం ఆయన సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ ని సందర్శించారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మంత్రికి స్వాగతం పలికి, ఆర్టీజీఎస్ పనిచేస్తున్న విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదేండ్ల మనోహర్ మాట్లాడుతూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతమంది వ్యవస్థ కలిగి ఉండటం అద్భుతమన్నారు. ఈ సాంకేతిక సదుపాయంతో ప్రభుత్వంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు చేపట్టగలమన్న నమ్మకం ఆర్టీజీఎస్ను చూశాకా కలుగుతోందన్నారు. టెక్నాలజీ కలిగి ఉండటం ఒక ఎత్తైతే, డాటా కలిగి ఉండటం అనేది చాలా ముఖ్యమన్నారు. డాటా వాస్తవాన్ని చాటుతుందని, డాటాను ఉపయోగించుకుని క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఆస్తులు, పథకాలు అమలు తీరు, లబ్ధిదారులకు పథకాలు ఎలా అందుతున్నాయి తదితర అంశాలను సమర్థవంతంగా నిర్వహించుకోవచ్చని తెలిపారు. రియల్ టైమ్ గవర్నెన్స్ను ప్రజలకు ఒక పద్ధతి ప్రకారం క్షేత్రస్థాయిలో పంచాయతీ, పురపాలక స్థాయిలో అందించడానికి ఆర్టీజీఎస్ చక్కగా పనిచేస్తోందన్నారు. ఈ సమాచారంలో శాఖల్లో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ఇంకా మెరుగ్గా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి, అలాగే కార్యక్రమాల అమలుకు ఒక నిర్దిష్ట కాలపరిమితి పెట్టుకుని ప్రభుత్వంలో జవాబుదారీతనం పెంచేలా ఉపయోగించుకోవచ్చని ఆర్టీజీఎస్ను చూశాకా నమ్మకం కలుగుతోందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి సాంకేతిక సహకారం అందించడంలో అద్భుతంగా పనిచేస్తున్న ఆర్టీజీఎస్ సీఈఓ, ఆ సంస్థ అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఒకే ప్రభుత్వం, ఒకే రాష్ట్రం, ఒకే పౌరుడు, ఒకే డాటా విధానంతో స్మార్ట్ గవర్నెన్స్ను ప్రజలకు అందించే విధంగా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ఎలా అమలవుతున్నాయనేది నిరంతరం పర్యవేక్షిస్తూ ఆర్టీజీఎస్ ఎప్పటికప్పుడు తనవద్ద ఉన్న డాటా ఆధారంగా విశ్లేషిస్తోందన్నారు. ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో అపారమైన డాటా లభ్యమవుతోందని, అయితే ఇప్పటి వరకు ఈ డాటా అంతా ఒకే చోట అనుసంధానం కాలేదని, ఆర్టీజీఎస్ ఇప్పుడు అన్ని శాఖల్లో లభ్యమవుతున్న డాటాను సేకరించి ఒక పెద్ద డాటా లేక్ను ఏర్పాటు చేస్తోందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డీప్టెక్ సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని ఈ డాను విశ్లేషించి ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం అందించడానికి ఆర్టీజీఎస్ సహకారం అందిస్తుందని చెప్పారు.రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ, ప్రతి పల్లెకు ఒక ప్రత్యేక ప్రొఫైల్ రూపొందిస్తామన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతా పథకాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. త్వరలోనే వాట్సాప్ గవర్నెన్స్ కూడా ప్రజలకు అందుబాటులోకి రాబోతోందన్నారు. కార్యక్రమంలో ఆర్టీజీఎస్ డిప్యూటీ సీఈఓ ఎం. మాధురి తదితరులు పాల్గొన్నారు.

# మీడియాను సత్కరించడం కనీస బాధ్యత!

## సర్వేపల్లి నియోజకవర్గం జనసేన నాయకుడు బొబ్బేపల్లి సురేష్ నాయుడు



**పొదలకూరు జనవరి 09 (వార్తాప్రభ)** అహర్నిశలు సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న మీడియా వారిని సత్కరించుకోవడం కనీస బాధ్యత అని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక ఆర్అండ్బీ అతిథి గృహంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పొదలకూరు మండల విలేకరులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మీడియా వారిది కీలకపాత్ర అన్నారు.విలేకరులు ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేస్తారన్నారు. అలాంటి వారిని సత్కరించుకో వడం మనందరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మహిళా అధ్యక్షురాలు బొమ్మినేని వాణి భవాని నాయుడు ఎన్ రవి తురకా ప్రసాద్ బి మనోజ్ కె ప్రసాద్ వై మనోజ్ దినేష్ శశి ఎం ప్రవీణ్ బి.దినేష్ ఉమేష్ శశి కుమార్ తెదేపా మైనారిటీ నాయకులు షేక్ జమీర్ షేక్ ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుదాస్ కు ఘన నివాళి



**కోడూరు, జనవరి 9( వార్త ప్రభ)** :రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ అద్దంకి పాండురంగారావు సోదరుడు అద్దంకి ప్రభుదాస్ (45) బుధవారం గుండెపోటు తో మృతి చెందారు.గురువారం అవనిగడ్డ నియోజకవర్గం జనసేన యువ నాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, మండలి వెంకట్రామ్, తూర్పు కృష్ణ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు ప్రభుదాస్ భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పాండురంగారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక పార్టీ నేతలు పాల్గొని ప్రభుదాస్ కు నివాళులర్పించారు.

# మద్యం మత్తులో యువతులు వీరంగం

● కారుతో ఆటోను ఢీ, 5 గురు కు గాయాలు ● కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై దురుసు ప్రవర్తన



**మచిలిపట్నం జనవరి 9 (వార్తాప్రభ)**మచిలీపట్నం మంగినపూడి బీచ్ రోడ్ లో గోపుని వాని పాలెం గ్రామం ప్రాంతంలో కొంతమంది యువతి, యువకులు కారు లో అతి వేగంగా వెళ్లి ఆటోను ఢీ కొట్టి, స్థానికులపై రంకెలు వేస్తూ హల్చల్ చేసి నానా రాదంతం చేశారు. మత్తులో యువతులు, యువకులు తమ ఇష్టారాజ్యంగా ప్రవర్తించిన తీరుతో విసిగిపోయిన స్థానికులు మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మత్తులో ఉన్న యువతులు,యువకులు చేసిన బీభత్సం స్థానికంగా సంచలనం సృష్టించింది. సేకరించిన వివరాలు ప్రకారం మూడు వాహనాలలో కొంతమంది యువతి ,యువకులు బీచ్ ని సందర్శించడానికి మంగినపూడి సముద్ర తీర ప్రాంతానికి వెళ్లి ఎంజాయ్ చేశారు.ఆ సమయంలో యువతి ,యువకులు మద్యం సేవించి పార్టీలో పాల్గొన్నారు అని తెలుస్తోంది. పార్టీ ముగించుకొని అనంతరం యువతీ, యువకులు తమ వాహనాలలో మచిలీపట్నం వైపు బయలుదేరారు. తెల్ల కారు లో ఉన్న యువకుడు మద్యం మత్తులో తమ వాహనంతో ఆటోను ఢీకొట్టాడు. ప్రయాణికులతో మచిలీపట్నం నుండి కానూరుకు వెళ్తున్న ఆటో కారు డి కొట్టడం తో పల్టీ కొట్టింది. ఆటోలో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు క్షతగాత్రులను మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మద్యంమత్తులో ఉన్న యువతి, యువకులను సదరు విషయాన్ని ప్రశ్నించగా వారు తప్పించుకుంటానికి ప్రయత్నం చేస్తే స్థానికులు ఆ వాహనాన్ని చుట్టుముట్టారు. అసలే మత్తులో ఉన్న యువతులు, స్థానికులు వాహనాన్ని చుట్టూ ముట్టడంతో కోపద్రకులైన ఇద్దరు యువతులు వాహనం నుంచి దిగి నానా బీభత్సం చేశారు. చుట్టుపక్కల స్థానికులతో వాగ్వాదానికి దిగి రంకెలు వేస్తూ గుద్దుకుంట తీసుకుపోని వాహనాన్ని అంటూ తప్పించుకోవాలని ప్రయత్నం చేశారు. అయితే ఆటో డ్రైవర్ మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా పోలీసులు వచ్చి ఆ యువతీ యువకులను పోలీస్ స్టేషన్ తీసుకువెళ్లి విచారిస్తున్నారు. ఆ సమయంలో సదరు విషయాన్ని తెలుసుకొని పోలీస్ స్టేషన్ వెళ్లిన విలేకరులకు చేదు అనుభవం ఎదురయింది. మత్తులో ఉన్న యువతులు కవరేజ్ కి వెళ్ళిన విలేకరులపై దురుసుగా ప్రవర్తించి ఫోను లాక్కొని పోలీస్ స్టేషన్ లోనే వీరంగం సృష్టించి ఘర్షణ పడ్డారు. మచిలీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కల్పించుకోవడంతో ఘర్షణ సర్దుమనిగింది.పోలీస్ స్టేషన్ లోనే ఇంత హంగామా సృష్టించిన యువతులు, యువకులు ఎక్కడి నుంచి వస్తున్నారు? మద్యం సేవించారా లేక మరే ఇతర మత్తు పదార్థాలు సేవించారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మద్యం మత్తులో యువతి, యువకులు చేసిన వీరంగానికి సోషల్ మీడియాలో వేదికగా నిలవగా రాష్ట్రమంతా వైరల్ అయింది. ఆటోను ఢీ కొట్టిన ఘటనపై పోలీసులు ఆ యువతీ యువకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సంగం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు



**సంగం, జనవరి 09 (వార్తాప్రభ):** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం మండల కేంద్రంలోని జడ్పీ హై స్కూల్లో ప్రధానో పాధ్యాయులు బుజ్జయ్య ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహి ంచారు. ముందుగా విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులు పండరి భజన, కోలాటం వేశారు. అనంతరం భోగి మంటలు వేసి సంబరాలు చేసుకున్నారు. దీంతో పాఠశాలలో పండగ సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాలంటీర్లకు బకాయి పడ్డ గౌరవ వేతనాలు తక్షణమే చెల్లించాలి.

## ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పరుచూరి రాజేంద్ర బాబు, ప్రధాన కార్యదర్శి లంకా గోవిందరాజులు డిమాండ్





**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న వాలంటీర్లకు గౌరవ వేతనం తక్షణమే చెల్లి ంచాలని ఆంధ్రప్రదేశ్ స్టేట్ వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు డిమాండ్ చేశారు. గురువారం గురునానక్ కాలనీలోని నిర్మాన్ భవన్ లోగల ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయాల రాష్ట్ర డైరెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి అనంతరం రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ శివరామకృష్ణ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు,లంకా గోవిందరాజులు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉగాది సందర్భంగా వాలంటీర్లకు శుభవార్త తెలియజేస్తున్నాను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తూ పదివేల గౌరవ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క హామీని కూడా నిలబెట్టుకోలేదని విజయవాడ వరదల సమయంలో వాలంటీర్ల ద్వారా సేవలు చేయించుకుని నేడు వాలంటీర్ల ద్వారా అటెండెన్స్ కూడా వేయించుకు నేటటువంటి అవకాశం లేకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాలంటీర్లకు బకాయి పడ్డటువంటి వేతనాలు చెల్లించాలని కోరారు. ఆగస్టు 21న సాక్షాత్తు రాష్ట్ర గ్రామ వార్డు సచివాలయాల డైరెక్టర్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించి మరీ వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది అని చెప్పారని నేడేమో మంత్రి బాల వీరాంజనేయ స్వామి , మంత్రి లోకేష్ లు వాలంటీర్ల వ్యవస్థపై అవాకులు చవాకులు పేలడం సరికాదని గత ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ కొనసాగింపుగా జీవో ఇవ్వకపోతే నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని వారిని కొనసాగించాలని నూతన జీవో విడుదల చేస్తే తప్పేముందని అన్నారు. కోర్టులు కేసుల్లో ఉన్నటువంటి అమరావతి రాజధానిగా కొనసాగిస్తామని చెప్పినటువంటి పెద్దలు మరి వాలంటీర్లను ఎందుకు కొనసాగించాలని అడిగారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లకు ఇచ్చినటువంటి హామీకి కట్టుబడి పదివేల గౌరవ వేతనంతో దేవస్థానం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.మమత,దమ్ము రమేష్, టి.శైలజ, షేక్ భాజీ, ఎం.అనిల్ కుమార్, ఎం. వేగేష్,ఎస్ కే షబనా,అంజలి,దుర్గ, పి.నరేష్, పి. నాగ పార్వతి,షైనీ,తులసి దేవి, డి.స్వప్న,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన షాబుఖారి బాబా దర్గా ఉరుసు మహోత్సవాలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక





**ఇబ్రహీంపట్నం జనవరి 09(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొండపల్లిలోని సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం హాజరత్ సయ్యద్ షాబుఖారి బాబా దర్గా 428 వ ఉరుసు మహోత్సవాలు గురువారం నాడు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉరుసు మహోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక పాల్గొన్నారు. ఉరుసు మహోత్సవ కమిటీ చైర్మన్ అల్తాఫ్ బాబా వారిని సాదరంగా ఆహ్వానించి ఇస్లాం సంప్రదాయం ప్రకారం ఘనంగా సన్మానించారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన షాబుఖారీ బాబా దర్గా ఉరుసు మహోత్సవంలో పాల్గొనటం ఎంతో సంతోషకరమని, కుల మతాలకు అతీతంగా లక్షలాదిగా భక్తులు బాబా వారిని దర్శించి తమ కోర్కెలు నెరవేర్చాలని ఆయన ఆశీస్సులు పొందుతారు. ఉరుసు మహోత్సవానికి అన్ని ఏర్పాట్లు ఎంతో బాగా చేశారని అన్నారు. ప్రతిరోజు భక్తులందరికీ అన్నదానం చేయడం అభినందనీయమన్నారు.ముస్లిం మైనార్టీ నాయకులు ఫారూఖ్ షూబ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జీవి అకాడమీ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కోడూరు, జనవరి 9 (వార్త ప్రభ)** :కోడూరు లోని జీవి అకాడమీ స్కూల్ నందు గురువారం భోగిమంటలతో, విద్యార్థుల కోలాటం ప్రదర్శనతో సంక్రాంతి సంబరాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా బాలికలకు రంగవల్లుల పోటీలు, బాలురకు పతంగ ప్రదర్శన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి స్కూల్ చైర్మన్ జీవి అకాడమీ సంస్థల అధినేత వెంపటి గోపీచంద్ బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసు విద్యార్థిని విద్యార్థులకు భారతీయ సంప్రదాయాల గురించి, సంక్రాంతి పండుగ యొక్క విశిష్టత గురించి వివరించారు.ఈ సంక్రాంతి సంబరాలలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అందరూ ఎంతో ఆనందంగా ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు.

# పొరపాట్లకు తావు లేకుండా రీ సర్వే చేయాలి

● జనవరి 20 నుంచి రీ సర్వే ప్రారంభం ● రీ సర్వే ప్రక్రియపై కృష్ణా యూనివర్సిటీలో కార్యశాల నిర్వహించిన జిల్లా కలెక్టర్





**మచిలీపట్నం జనవరి 9 (వార్తాప్రభ)** పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం రీ సర్వే చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా సర్వే భూమి రికార్డుల శాఖ ఆధ్వర్యంలో రీ సర్వే ప్రక్రియపై కృష్ణా యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల భవనం ఆడిటోరియంలో గురువారం రెవెన్యూ అధికారులు, సిబ్బందికి కార్యశాల నిర్వహించారు. ఉదయం బందరు డివిజన్ పరిధిలోని వారికి, మధ్యాహ్నం ఉయ్యూరు డివిజన్ పరిధిలోని రెవెన్యూ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఇరువురు రీ సర్వే ప్రక్రియపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంద సంవత్సరాల తర్వాత జరుగుతున్న ఈ రీ సర్వే రాబోయే సంవత్సరాలలో చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా పక్కా ప్రణాళికతో పకడ్బందీగా చేపట్టాలన్నారు. జనవరి 20వ తేదీ నుంచి జిల్లాలో రీ సర్వే ప్రారంభమవుతుందన్నారు. తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు రీ సర్వే ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తారని, సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నాణ్యమైన రీ సర్వే చేయాలన్నారు. సమస్యలు గల భూముల విషయంలో జాగ్రత్త వహించాలని, అనుభవదారులు హక్కుదారులు, ప్రైవేటు ప్రభుత్వ భూములు, భూ సేకరణ భూములు గుర్తించి నమోదు చేయడంలో క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. రికార్డుల ప్రకారం సక్రమంగా ఉంటూ భూ యజమానులు లేదా రైతులకు సంబంధించిన భూ విస్తీర్ణం, భూ సరిహద్దులు వంటి వివాదాలను ఇరువురికి సమ్మతంగా ఉంటేసాధ్యమైనంతవరకు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించాలని సూచించారు. రీ సర్వే సమయంలో భూమికి సంబంధించిన వ్యక్తులు స్వగ్రామంలో కాకుండా రాష్ట్రంలో లేదా ఇతర ప్రాంతాలలో ఉంటున్నట్లయితే వారికి తప్పనిసరిగా సమాచారం అందించి పిలిపించాలని, ఇతర దేశాలలో నివసిస్తున్న వారి విషయంలో వారు సూచించిన వ్యక్తుల సమక్షంలో రీ సర్వే చేయాలన్నారు. భూమి నిజనిర్ధారణ (గ్రౌండ్ ట్రూతింగ్), భూమి ధ్రువీకరణ (గ్రౌండ్ వాలిడేషన్) ప్రక్రియలు సక్రమంగా జరిగితే రీ సర్వేలో నాణ్యమైన ఫలితాలు పొందవచ్చని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. రీ సర్వేకు సంబంధించిన హ్యాండ్ బుక్ ను సమగ్రంగా చదివి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియ ప్రారంభించేముందు అందుకు సంబంధించిన వివరాలతో ఆయా గ్రామాలలో గ్రామసభతో పాటు ర్యాలీలు నిర్వహించి ప్రజలకు తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. రీ సర్వే ప్రక్రియకు సంబంధించిన అధికారులు, సిబ్బందితో పాటు ఆయా గ్రామాలలోని భూ యజమానులు రైతులతో కూడిన ఫోన్ నెంబర్లతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఏ రోజున ఏ సర్వే నంబర్లు రీ సర్వే చేస్తున్నదీ సమాచారం అందించాలని సూచించారు. అనంతరం వారు రీ సర్వే ప్రక్రియపై రెవెన్యూ అధికారులు, సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె చంద్రశేఖర్ రావు, కే ఆర్ ఆర్ సీ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, మచిలీపట్నం, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, బీఎస్ హేలా షారోన్, తహసీల్దార్లు, వీఆర్వోలు, గ్రామ, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## గోపికా గీతం



(తిరుప్పావై)

ధనుర్మాస స్నాన, వ్రత సంకీర్తనం

### ఇరవై ఐదవ పాశురం:

"ఒరుత్తి మగనాయ్ పిఅన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర,
తరక్కిలా నాగిత్తాన్ త్తీనినైన్ద
కరుత్తైప్పిళ్ళైక్ష్న్ వయిట్రిల్
నెరుప్పెన్న నిన్ర నెడుమాలే ! యున్నై
అరుత్తిత్తు వన్దోమ్, పఱై తరుతియాగిల్
తిరుత్తక్క శెల్వముమ్ శేవగముమ్ యామ్పాడి
వరుత్తముమ్ తీర్ న్దు మగిళిన్దు ఏలో రెమ్బావాయ్."

**వివరణ :** ఓ యాదవ ముఖండ! మథురలో దేవకీ వాసుదేవులకు పుత్రుడిగా పుట్టి, తమ జన్మానందం గోకులంలో యశోదా నందగోపుల ఒడిలో పెరిగి, తమ ప్రాణహంతకుడైన తమ మేనమామ కంసుడిని తుదకు సంహరించినవారు. తమ శత్రువులపై అగ్నిని పోలిన దారుణమైన కోపముతో, తమ భక్తులపై కరుణారసమును కురిపించువారు. తమ ధైర్య సాహసములతో శత్రువులను శిక్షించే బలపరాక్రమముతో, తమ అనుభవం, ప్రేమ, మరియు దయతో భక్తుల ఆశీస్సుగా నిలిచినవారు. మేము ఈ నెలపాటు తమ కీర్తిని గానం చేస్తూ, ధనుర్మాస వ్రతమును ఆచరించాము. తమ అనుగ్రహముతో మాకు నిరతిశయ బ్రహ్మానందాన్ని ప్రసాదించండి. మా జీవనంలో ఉన్న శోకమును తొలగించి, ఆనందమును నింపండి.

**సందేశం:** ఈ పాశురం భక్తుల ఆశ్రితత్వం మరియు భగవంతుని కరుణకు ప్రాధాన్యతను వ్యక్తం చేస్తుంది. 1. భగవంతుని దయ భక్తుల జీవితంలో మార్పు తెచ్చి, శోకాన్ని తొలగిస్తుంది.
2. దైవ కీర్తన, వ్రతాచరణ భక్తుల ఆధ్యాత్మిక పురోగతికి దారి తీస్తాయి.
3. భగవంతుని అనుగ్రహం సంపూర్ణ ఆనందాన్ని మరియు శాంతిని ప్రసాదిస్తుంది.

**భక్తుల పిలుపు:** "ఓ గోప గోపికా మానసచోరా! మా ధనుర్మాస వ్రతఫలమును మాకు ప్రసాదించి, మమ్మల్ని ఆనందంతో నింపండి."

ఆండాళ్ తిరువడిగలే శరణం

రచయిత - వై.ఎస్. యాదవ్,
చైర్మన్, జై యాదవ్ జై మాధవ్ ట్రస్ట్.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అంబేద్కర్ యువజన సంఘం నాయకులు




**తొర్రూర్ జనవరి 9 (వార్తా ప్రభ)** పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని-ఝాన్సీరెడ్డి ని పాలకుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, గురువారం, అరిపిరాల గ్రామం అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గద్దల పరుశురాం మర్యాదపూర్వకంగా కలసిన హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా కోఆర్డినేటర్ తలారి మాధవన్ నువ్వు కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి , భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని వర్గాల, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే విధంగా, ఎమ్మెల్యే కృషి చేయాలని వారు కోరారు.

## తొక్కిసలాట ఘటనకు టీటీడీ పాలకమండలి బాధ్యత వహించాలి

- కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ డిమాండ్



**ఇబ్రహీంపట్నం, జనవరి 9 (వార్తా ప్రభ ప్రతినిధి):-** తిరుమల తిరుపతి దేవస్థానంలో తొక్కిసలాట ఘటనకు టీటీడీ చైర్మన్, పాలక మండలి నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు బొర్రా కిరణ్ అన్నారు. తిరుపతి తొక్కిసలాట మృతులకు కొండపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నివాళు లర్పించారు. వారి పవిత్రాత్మలకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలనా యంత్రాంగం వైఫల్యానికి నిదర్శనమన్నారు. టీటీడీ చరిత్రలో జనవరి 8వ తేదీ ఒక చీకటి రోజన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందడం, అందులో ఐదుగురు మహిళలు ఉండటం బాధాకరమన్నారు. అధికారులు, పోలీసుల వైఫల్యం, సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. భవిష్యత్ లో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా టీటీడీ యాజమాన్యం, ప్రభుత్వం ముందు జాగ్రత్త తీసుకోవాలని కోరారు. తొక్కిసలాట ఘటనపై వెంటనే అత్యున్నత విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం చెల్లించాలని, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి పోతురాజు ఏసుదాసు, రాగాల రాము, చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, మొగిలి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## దాచూరు చీపినాపిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



**కలువాయి జనవరి 9 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలువాయిలోని జెడ్ పి హైస్కూల్ చీపినాపి నందు ప్రధానోపాధ్యాయులు యస్ జనార్ధన్ రెడ్డి మరియు జెడ్ పి హైస్కూల్ దాచూరు ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయురాలు యం లక్ష్మీ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబురాలను కన్నుల పండుగగా నిర్వహించారు. స్కూల్ లోని చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. భోగి మంటలు వేసి అందంగా రంగవల్లికలు వేసి సాంప్రదాయ నృత్యాలతో భోగి మంటల చుట్టూ తిరుగుతూ సందడి చేశారు. పల్లెటూళ్ళ నందు రైతులు పంటలు చేతికి వచ్చిన తరువాత సంక్రాంతి పండుగను ఏ విధంగా జరుపుకుంటారో ఈ సంబరాలను కళ్ళకు కట్టినట్లుగా చూపించారు. అలాగే విద్యార్థులు వేసిన నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సర్పంచ్ అనురాధ స్కూల్ ఛైర్మన్ పెంచల స్వామి విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ

**కామారెడ్డి,జనవరి 09. (వార్తాప్రభ)** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం లోని అల్మాజిపూర్ గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబం సాతెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సాతెల్లి కిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించారు. రేకుల షెడ్డులో ఉంటున్న నిరుపేద కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందాచేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మనోధైర్యం కల్పించారు. అదే గ్రామానికి చెందిన మహేశ్వరం చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయనతో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉష గౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావ్, అల్మాజిపూర్ సర్పంచ్ మాధవి దత్తు, అల్మాజిపూర్ పూర్ గ్రామస్తులు కోర్న సాయిలు, హన్మంతు, చిరంజీవి, పెంటయ్య, పాశం భూమా రెడ్డి, తుమ్మ బాలకిష్టయ్య, కోర్న లాక్షినారాయణ తదితరులు ఉన్నారు.

## వైకుంఠ ఏకాదశికి వైష్ణవాలయాల్లో ఏర్పాట్లు పూర్తి.

**చల్లపల్లి: అవనిగడ్డ: జనవరి 9(వార్తాప్రభ ప్రతినిధి)** శ్రీ మహావిష్ణువును భక్తిశ్రద్ధలతో అర్చిస్తే సిరిసంపదలతో పాటు ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం అదే స్వామి కొలువైన వైకుంఠం లోని వాకిళ్లు తెరుచుకొనే ముక్కోటి ఏకాదశి నాడు స్వామివారిని ఉత్తర ద్వారం నుండి దర్శిస్తే భక్తుల ఆనందపారవశ్యం చెప్పనలవి కాదు. సూర్యుడు ఉత్తరాయణానికి మారే ముందు రోజు వచ్చే ధనుర్మాస శుద్ధ ఏకాదశినే ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, స్వర్గధార ఏకాదశి, మోక్ష ఏకాదశి అని పిలుస్తారు. దక్షిణాయనంలో యోగనిద్రలోకి వెళ్ళిన శ్రీమన్నారాయణుడు కార్తీక శుద్ధ ఏకాదశి నాడు మేల్కొంటాడని అలా మేల్కొన్న స్వామిని దర్శించుకునేందుకు ముక్కోటి దేవతలు మార్గశిరం లో వచ్చే ఏకాదశి రోజున వైకుంఠానికి చేరుకుంటారని భక్తుల విశ్వాసం. అంతటి ప్రేమ పవిత్రమైన ముక్కోటి ఏకాదశి నాడు ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకుంటే స్వర్గలోకప్రాప్తి కలుగుతుందని భక్తుల నమ్మకం. సనాతన ధర్మంలో ఎంతో ప్రాశస్త్యం కలిగిన ముక్కోటి ఏకాదశి వేడుకలకు ఘంటసాల మండలం శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీ ఆదిఆంధ్ర మహావిష్ణువు, శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ కాకుళేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ఉప కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాద రావు నేతృత్వంలో విస్తృత ఏర్పాట్లు చేశారు. ఇదేవిధంగా అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు వైష్ణవాలయాల్లో ముక్కోటి ఉత్సవాలకు ఏర్పాట్లు చేశారు.

## దనపు అంతస్తుల, కొత్త పనుల స్పెషల్ డ్రైవ్

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ జనవరి 9 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ గురువారం ఉదయం లబ్బీపేట పరిసర ప్రాంతాలను పర్యటించి, జరుగుతున్న పన్నుల స్పెషల్ డ్రైవ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ విభాగం సిబ్బంది అనగా సచివాలయం అడ్వెన్స్ సెక్రటరీలు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వారి వారి పరిధిలో నూతనంగా నిర్మించిన భవనములకు అదనపు అంతస్తుల నిర్మాణం మరియు భవనము వాడుకములో మార్పులను గుర్తించి ఆ భవనముల ఇంటి పనులను క్రమబద్ధీకరించుట జరుగుతుందని.



ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఇంకాను గుర్తించకుండా మిగిలిపోయిన భవనాలకు స్పెషల్ డ్రైవ్ చేపట్టుట నిర్ణయించారని. కావున ఎడ్మిన్ సెక్రటరీలు రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గుర్తించిన నూతన భవనంలకు ప్రజలు సహకరించి వారి ఆస్తి దస్తావేజుల నకళ్లను అందజేసి పనులను విధించుటకు మరియు గుర్తించని భవనముల యజమానులు స్వచ్ఛందముగా సంబంధిత సచివాలయంలో దరఖాస్తు చేసుకొని ఈ స్పెషల్ డ్రైవ్ ఉపయోగించుకోని, విజయవాడ నగర అభివృద్ధికి సహకరించవలసిందిగా కమిషనర్ కోరారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ జి సృజన, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు అడ్మిన్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## బాపులపాడు జడ్పీహెచ్ స్కూల్ ఆవరణలో సంక్రాంతి సంబరాలు



**హనుమాన్ జంక్షన్, జనవరి 9(వార్తాప్రభ)**జిల్లా పరిషత్ హైస్కూల్ బాపులపాడు నందు ప్రధానోపాధ్యాయులు టీవీ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా జెడ్పిటిసి సభ్యురాలు గంగాభవాని, మాజీ జెడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్, స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ అధినేత సత్య ప్రసాద్, మరియు మూల్పూర్ సాయి కళ్యాణి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలలో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థుల వేషధారణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మూడో తరగతి, నాలుగో తరగతి పిల్లలకు భోగి పళ్ళు పోశారు. పాఠశాల ఆవరణ రంగువల్లలతో తీర్చిదిద్దారు . తెలుగుదనం ఉట్టిపడేలా చేసిన ఏర్పాట్లను చూసేందుకు విద్యార్థుల తల్లితండ్రులు వచ్చి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి స్లో సైక్లింగ్ రేస్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మూల్పూర్ సాయి కళ్యాణి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ 2 సురేష్ కుమార్, ఐ డి ఎఫ్ సి బ్యాంక్ ప్రతినిధి లక్ష్మణ్ ,విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఎస్ఎంసి సభ్యులు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పందెం రాయుళ్ళ పై ప్రత్యేక నిఘా

తాసిల్దార్ వై వెంకటేశ్వర్లు



**ఇబ్రహీంపట్నం, జనవరి 9 (వార్తా ప్రభ ప్రతినిధి):-** సంక్రాంతి సంబరాల పేరిట నిర్వహించే కోడిపందేలు, పేకాట, బెట్టింగ్ లు, జంతు హింస నివారణకు మండల, గ్రామస్థాయి అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ వై.వెంకటేశ్వర్లు తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు మండలంలో అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని, కోడిపందేల నిర్వహణకు బరులు సిద్ధం చేస్తే వాటిని నిర్మూలించాలని సూచించారు. పందెం బరులకు ఎవరైనా తమ పొలాల్లో అనుమతి ఇస్తే ప్రభుత్వం తీసుకునే చర్యలకు పొలం యజమాని బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. కోడి పందెం రాయుళ్ళు, కత్తులు తయారు చేసేవారు, కోడి పుంజులకు కత్తులు కట్టే వారిపై నిఘా ఉంచాలన్నారు. గతంలో ఇదే తరహా నేరాలకు పాల్పడి అరెస్ట్ అయిన వారిని బైండోవర్ చేయాలన్నారు. కోడిపందేలు, పేకాట శిబిరాలు, బెట్టింగ్ లు నిర్వహిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## నిరక్షరాస్యులలో చదువు పై అవగాహన కల్పించాలి ఎంపీడీవో





**సంగం, జనవరి 09 (వార్తాప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం ఎంపీడీఓ కార్యాలయం లో ఉల్లాస్ పథకం లో భాగంగా అక్షరాస్యత పై వెలుగు విఓఏ లతో ఎంపీడీఓ షాలెట్, వెలుగు ఏపీఎం రవిశంకర్ రెడ్డి సమావేశం నిర్వహించారు. మండలంలో నిరక్షరాస్యులకు చదువు చెప్పడంపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం విఓఏ లకు హాజరు పట్టి, అభ్యాసుకుల కరదీపికలను అందించారు. వెలుగు విఓఏ లను వాలంటీర్ టీచర్లుగా నియమించామని వారు నిరక్షరాస్యులకు చదువు చెప్తారని తెలిపారు. మండలంలో 458 మంది నిరక్షరాస్యులను గుర్తించామని తెలిపారు. 46 కేంద్రాలలో టీచర్ల ద్వారా ఉల్లాస్ పథకం లో భాగంగా నిరక్షరాస్యులకు చదువు చెప్పడం జరుగుతుందని తెలిపారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడానికి సమావేశాలు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి,జనవరి 09. (వార్తాప్రభ)**గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పలు శాఖల అధికారులు, దివ్యాంగుల సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు లేవనెత్తిన అంశాలకు సంబంధించినవి పరిస్కరించడాని, చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. సదరం క్యాంప్ లకు హాజరైన దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు, నాలుగు సంవత్సరాల కాలానికి ఇచ్చే సదరం సర్టిఫికెట్స్ కు మీ సేవా ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులకు లేఖలు రాస్తామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలపై అర్జీలను ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణిలో సమర్పించవచ్చునీ తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రత్యేకంగా సీట్ల కేటాయింపు విషయంలో డిపో మేనేజర్ లతో చర్చించి చర్యలు తీసుకొంటామని తెలిపారు. దివ్యాంగులకు స్వయం సహాయక గ్రూప్ లు ఉన్నప్పటికీ వాటిని పూర్తి స్థాయిలో నడిచే విధంగా చర్యలు తీసుకొని ఋణాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం క్రింద 150 రోజుల పని దినాలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దివ్యాంగులకు పోస్టల్ శాఖ ద్వారా కాకుండా బ్యాంకు ఖాతాల ద్వారా చెల్లించేందుకు పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులో 5 శాతం కేటాయించాలని కోరిన మేరకు చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సహకరిస్తామని తెలిపారు. రైల్వే పాసుల విషయంలో రైల్వే అథారిటీ వారికి లేఖలు రాస్తామని తెలిపారు. అలీంకో వారిచే క్యాంపులు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. చౌక ధరల దుకాణాల కేటాయింపులు ఆయా ఆర్డీఓ లతో మాట్లాడి చర్యలు చేపడతామని అన్నారు. ప్రతీ కార్యాలయంలో ర్యాంపు నిర్మించే విధంగా ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

# తిరుపతి లో మరణాలను ఎవరు ఖాతాలో వేస్తారు...?

## ఎంపీపీ ల సంఘ రాష్ట్ర అధ్యక్షులు మార్కపూడి గాంధీ



**పెనుగంచిప్రోలు,జనవరి 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్లో జరిగే ప్రతి దుశ్చర్యకు కారణం జగన్మోహన్ రెడ్డి అని కూటమి పెద్దలు విమర్శించడం అలవాటయింది మరి ఇపుడు తిరుపతిలో జరిగిన దుర్ఘటనకు కారణం ఎవరో చెప్పాల్సిన బాధ్యత కూటమి పెద్దలకు ఉంది అని వై ఎస్ ఆర్ సిపి ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ అన్నారు, మరి ముఖ్యంగా పవన్ కళ్యాణ్ అయితే ప్రతిదానికి జగన్ ను విమర్శించడానికి ముందు వరుసలో ఉంటారు మరి తొక్కిసలాటకు కారణం కూడా జగనేనా అని చెప్పవలసిన అవసరం ఉంది. భక్తులకు కనీసం దర్శన టికెట్లు కూడా అందించలేని పరిస్థితిలో ఈ కూటమి ప్రభుత్వం ఉంది, సనాతన ధర్మం లాంటి భారీ డైలాగులు చెప్పే పవన్ కళ్యాణ్ ఈ సంఘటన మీద ఏం సమాధానం చెబుతారు అని ఎంపీపీ గాంధీ అన్నారు,టీడీపీ చైర్మన్ బిఆర్ నాయుడు మాటలు ఆయన బాధిత్యరాహిత్యం తెలియజేసేలా ఉన్నాయని చింతించడం తప్ప మనం ఏమీ చేయలేమ ని చైర్మన్ అనడం ఆయన అవివేకానికి అసమర్థతకు బాధ్యతరాహిత్యానికి నిదర్శనం అని ఈ యొక్క సంఘటన మీద తక్షణమే కమిటీ వేసి విచారణ చేసి బాధ్యులను కఠినంగా శిక్షించాలని దీనికి బాధ్యతగా టీటీడీ చైర్మన్ రాజీనామా చేయాలని మార్కపూడి గాంధీ డిమాండ్ చేశారు.

# సీతారామయ్య చొరవతో 8 కిలో మీటర్ల వరకు గుంటలు పూడ్చే కార్యక్రమం..



**పెనుగంచిప్రోలు, జనవరి 9 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు నుండి ముండ్లపాడు హైవే వరకు 8 కిలో మీటర్లు రోడ్డు పై వున్న గుంటలు పూడ్చేకార్యక్రమము, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రంలో సంక్రాంతి పండుగ కల్లా గుంటల రోడ్లన్నీ బాగు చేయాలని ఆదేశాలిచ్చినను అధికారులు అలసత్వంతో పెనుగంచిప్రోలు నుండి ముళ్లపాడు హైవే వరకు గుంటలు పూడ్చే కార్యక్రమానికి నిధులు కేటాయించలేదు, ఆ విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య తన సొంత నిధులతో పెనుగంచిప్రోలు నుండి ముండ్లపాడు హైవే వరకు గుంటలు పుడ్చే కార్యక్రమాన్ని మొదలు పెట్టినారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్,లగడపాటి ప్రవీణ్, మాదినేని త్రివిక్రమ్,మాదినేని శివ,తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభోగంగా మమతల పందిరి సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**హనుమాన్ జంక్షన్,జనవరి 9 (వార్తాప్రభ) :** వీరవల్లి గ్రామంలో మమతల పందిరి వారి ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు, వివిధ ఆటల పోటీలు, భోగీ మంటలు, చిన్నారులకు భోగిపళ్లు మన సంస్కృతి ప్రతిబింబించేయట్టట్లు గా అంగరంగ వైభవం గా జరిగింది . భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడా మంత్రిత్వ శాఖ మరియు మమతల పం దిరి సేవ సమితి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యమంలో మాజీ శాసనసభ్యుడు దాసరి బాలవర్ధన రావు ముఖ్య అతిథిగా పాల్గొని 106 వ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అధ్యక్షుడు లంక రమేష్ అభినందనీయుడు అని అన్నారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర కృష్ణా జిల్లా యువ అధికారి సుంకర రాము మాట్లాడుతూ కుట్టుమిషన్ శిక్షణ శిబిరం లో గ్రామస్థాయి లో సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవం గా నిర్వహించినందుకు పిల్లలను, గ్రామ పెద్దలను ప్రశంసించారు. నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణ తో గ్రామస్థాయి లో శిక్షణ పొందుతున్న నారీశక్తి మహిళలను అభినందించి రాబోయే కాలంలో సెంట్రల్ గవర్నమెంట్ తరపు నుంచి మమతల పందిరి సేవా సమితి కి పూర్తి స్థాయి సహాయ సహకారాలు అందిస్తాను అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిరిశం బాలకోటయ్య , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ జనరల్ సెక్రెటరీ కార్యక్రమం లో పాల్గొని , ఆటల పోటీలలో గెలుపొందిన వారికి 4 విభాగాలలో ప్రైజ్ మనీ అందించారు. డి ఆర్ డి ఎ మేనేజర్ కొడాలి సందీప్ కుమార్ మాట్లాడుతూ మమతల పందిరి సేవా సమితి కి భవిష్యత్తు లో తమ సంస్థ ద్వారా పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. తోట శ్యాంసుందర్ ALC చైర్మన్ మాట్లాడుతూ మమతల పందిరి సేవా సమితి చేస్తూన్న కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో లంక రమేష్ మాట్లాడుతూ ఇంత అద్భుతమైన కార్యక్రమానికి తన ఇంటి ఆవం-ణ ఇచ్చినందుకు మమతల పందిరి సేవా సమితి తరపున, నారిశక్తీ మహిళల తరపున, గ్రామ ప్రజల తరపున లంక సురేంద్ర మోహన్ బెనర్జీ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లంక అజయ్ కాకరాల శ్రీధర్ , గుండపనేని వేణుగోపాల్ , ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు మోర్ల ఉషారాణి, కోడిబోయిన బాబీ, అంగన్వాడీ టీచర్లు, మమతల పందిరి అడ్మిన్ టీం సభ్యులు పునుకొల్లు తేజ, రాయి గోపాలకృష్ణ, జితేంద్ర కుమార్, సువర్చల దేవి, మెక రాధ,లంక ప్రసాద్,వర్షిత, యనమదల ఈశ్వర్ తేజ, రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబ శివ రాయల్, చేరుకుమల్లి వెంకట రామారావు, లంక కిషోర్, నళిని కాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కండరాల వ్యాధిగ్రస్తునికి షిఫ్టింగ్ వీల్ చైర్ బహూకరణ



**గన్నవరం, జనవరి 9 (వార్తాప్రభ) :** కండరాల వ్యాధితో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న ఆత్మకూరు కు చెందిన పాలపర్తి ప్రమోద్ కు గన్నవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ షిఫ్టింగ్గ్ వీల్ చైర్ అందజేసింది. ప్రమోద్ విజ్ఞాపన మేరకు మానవతా సంస్థ రూ.40 వేల విలువైన వీల్ చైర్ ను గురువారం అందజేసింది. కంప్యూటర్ జాబ్ వర్క్ చేసుకునే ప్రమోద్ అనేక సంవత్సరాలుగా కండరాల వ్యాధితో మంచానికి పరిమితమయ్యాడు. ప్రస్తుతం వీల్ చైర్ అందించడంతో తనకు చాలా వరకు ఇబ్బంది తప్పిందని, తన పని సాఫీగా సాగేందుకు వీల్ చైర్ తోడ్పడుతుందని సంతోషం వ్యక్తం చేస్తూ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. మానవతా సంస్థ అధ్యక్షులు మడుపల్లి బాల కృష్ణమూర్తి మాట్లాడుతూ... తమ సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గత మూడు రోజులుగా మండలంలో 9 ప్రభుత్వ పాఠశాలల్లోనీ 6, 7, 8, 9 తరగతుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ఆయా పాఠశాలలకు వెళ్లి రూ. 75 వేల నగదు బహుమతులను ప్రతిభా పురస్కారాలు గా అందజేశామని తెలిపారు. అలాగే 10 వ తరగతి విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తరగతులు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ గన్నవరం శాఖ ప్రధాన కార్యదర్శి కర్రా వర ప్రసాద్, సహాయ కార్యదర్శి వీసం ప్రసాదరావు, సభ్యులు వడ్లమూడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ప్రీ స్కూల్ పిల్లలకు మెటీరియల్ అందించిన ఎస్బిఐ



**పెడన,జనవరి 9 (వార్తాప్రభ) :** అంగన్వాడి సెంటర్ లో ప్రీ స్కూల్ పిల్లలకు ఎస్బిఐ వారు మెటీరియల్ గురువారం అందజేశారు. తాళ్లపాలెం చెప్పారు తపసిపూడి గ్రామంలో ఆల్ ఇండియా ఎస్బిఐ బ్యాంకు వారు స్కూల్ బ్యాగ్స్ వాటర్ బాటిల్స్ పలకలు ను సిడిపిఓ గ్లోరీ అందజేశారు రోల్ ఎక్కువగా నమోదు అవుతున్న కేంద్రాలకు ఈ అవకాశాన్ని కల్పించినట్లు సీడీపీఓ తెలిపారు. అర్హత కలిగిన పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి స్కూల్లో చేర్పించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయులు భాలస్వామి మంజుల సూపర్వైజర్ ఏ లక్ష్మి ఎం ఎస్ కె అనురాధ అంగన్వాడీ కార్యకర్తలు నాగమణి అమల లక్ష్మి కుమారి మేరీ పద్మ తదితరులు పాల్గొన్నారు. పిల్లలకు మెటీరియల్స్ అందజేసిన ఎస్ బి ఐ వారిని పలువురు అభినందించారు.

# అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్ ను అవమానపరిచేలా ఉన్నాయి-బొర్రా కిరణ్

● బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు



**జి.కొండూరు,జనవరి 9 (వార్తాప్రభ) :** అమిత్ షా వ్యాఖ్యలు అంబేద్కర్ ను అవమానపరిచేలా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు. ఏఐసీసీ, ఏపీసీసీ చీఫ్ వై.య-స్.షర్మిల రెడ్డి పిలుపు మేరకు" జై బాపూజీ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ను అవమానపరిచేలా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ,అమిత్ షా రాజీనామా చేయాలని కోరుతూ జి.కొండూరు మండలంలోని ఆత్కూరు గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నిరసన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా బొర్రా కిరణ్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఈ దేశ ప్రజలకు,ఈ జాతికి క్షమాపణ చెప్పాలని, కేంద్ర మంత్రివర్గం నుంచి దక్షణమే తొలగించా లంటూ భారత రాష్ట్రపతి కి రాసిన లేఖను అంబేద్కర్ విగ్రహం పాదాల దగ్గర ఉంచుతూ పార్టీ నాయకులతో కలిసి నినాదాలు చేశారు. అనంతరం బొర్రా కిరణ్ మాట్లాడుతూ హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ప్రధానమంత్రి మోడీ సమర్థించటం దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతీయడమేనని అన్నారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి బీజేపీ తమ రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయాలనే దురుద్దేశంతోనే ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.ఇదంతా సంఘ్ పరివార్ కుట్రలో భాగమేనన్నారు.ఈ దేశంలో సంక్షేమం, అభివృద్ధి, శాంతిభద్రతలు సమగ్రంగా ఉండాలంటే దేశంలో మతత్వ పార్టీ అయిన బీజేపీ (BJP) ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే ఎన్డీఏ కూటమి సభ్యులు, కేంద్ర మంత్రులు చివరకు ప్రధానమంత్రి మోడీ కూడా అమిత్ షా వ్యాఖ్యలు ఖండించ లేదంటే ప్రధానమంత్రి కి అంబేద్కర్ పట్ల, దళితులు పట్ల ఏ వైఖరి ఉన్నదో అర్థమవుతుందన్నారు.అంబేద్కర్ ని అవమానించడం అంటే ఈ దేశంలో వున్న 140 కోట్ల మంది భారతీయులను అవమానించినట్లేనని, ప్రజల మనోభావాల్ని దెబ్బతీసిన అమిత్ షా ని దేశద్రోహిగా పరిగణించి తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించి పార్లమెంట్ సభ్యత్వం బర్తరఫ్ చేసి దేశ బహిష్కరణ చేయవలసినదిగా కాంగ్రెస్ పార్టీ తరపున బొర్రా కిరణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మాజీ ప్రధాన కార్యదరిశి పోతురాజు ఏసుదాస్, చెరుకూరి హరికృష్ణ,చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్, ఉప్పతల శ్రీను,వై కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాస్పరో స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

● ముఖ్య అతిథులుగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ తిరుమూరు సురేష్ రెడ్డి





**గూడూరు,జనవరి 9 (వార్తాప్రభ) :** గూడూరు పట్టణంలోని ప్రాస్పరో ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ దశరధరామరెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు రొటీరియన్ బండి శ్యామసుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్), మరియు రొటీరియన్ తిరువూరు సురేష్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంక్రాంతి శోభ ఉట్టిపడేలా వివిధ రకాల సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ భోగి సంక్రాంతి పండగల విశిష్టతను నేటి తరం యువతకు తెలియజేసే విధంగా కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని అన్నారు. తిరుమూరు సురేష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు సాంప్రదాయాన్ని నేటి తరం యువతకు తెలియజేసే విధంగా విద్యార్థుల చేత కార్యక్రమాలను రూపొందించన ప్రాస్పరో స్కూల్ వారికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ప్రాస్పరో స్కూల్ కరస్పాండెంట్ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థుల సుజనాత్మక శక్తిని పెంపొందించి తద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయికి వచ్చేదానికి అవకాశం ఉన్న కారణంగా పై కార్యక్రమాలు నిర్వహించి గెలుపొంది వారికి బహుమతులు ఇవ్వడం జరిగిందని తెలిపారు . పై కార్యక్రమంలో ప్రిన్సిపల్ యాంటోనీ , టీచర్స్, విద్యార్థినీ విద్యార్థులు , మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద వారి కంటి చూపుకు వెలుగు రేఖ గా అఖండ ఫౌండేషన్



**బాపట్ల, జనవరి 9 (వార్తాప్రభ) :** చిరుప్రాయంలోనే మసకబారుతున్న కంటిచూపునకు వెలుగు రేఖగా మారేందుకు అఖండ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. పోషకాహార లోపం, మొబైల్స్ ప్రభావంతో రెండు పదులు దాటకుండానే చీకట్లు అలుముకుంటున్న బాలలకు వెలుగు దివ్వెగా మారింది. బాల్యంలోనే కంటి పొరల్లో ఉబికి వస్తున్న కన్నీటిని మానవత్వంతో తుడిచి మేమున్నామంటూ ఆపన్న హస్తం అందించింది. అఖండ ఫౌండేషన్... అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలల జీవితాల్లో చీకట్లు పారదోలేందుకు గురువారం బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ జె వెంకట మురళి హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మురళి మాట్లాడుతూ మనిషికి నయనం ప్రధానమని, బాలల జీవితాల్లో వెలుగులు తీసుకొచ్చేందుకు అఖండ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. చిన్నారులు ఎక్కువగా ఎలక్ట్రానిక్స్ పరికరాలకు బానిసలు అవుతున్నారని, ఈ కారణంగా కంటి సమస్యతోపాటు ఇతర అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని తెలిపారు. చిన్నారుల కోసం కంటి వైద్య శిబిరం నిర్వహించి కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా పంపిణీ చేయడంపై జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ మాట్లాడుతూబీ ఫౌండేషన్ ద్వారా ఇప్పటికీ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని, ఎవరు ఆపదలో ఉన్నా తాము ముందుంటామని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో టీవీలు, మొబైల్స్ వాడకం పెరిగిపోవడంతో చిన్న వయసులోనే కంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బాలలకు కంటి పరీక్షలతోపాటు కళ్ళజోళ్ళు కూడా ఉచితంగా అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, డి ఎం హెచ్ వో డాక్టర్ విజయమ్మ, బాపట్ల ఎమ్మార్వో సలీమా, మునిసిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి,, మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, రాజశ్రీ, పి టి మాస్టర్ కత్తి శ్రీనివాసరావు, అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, మర్రి అశోక్ చక్రవర్తి, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# బి ఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడిన అమిత్ షా ను మంత్రి పదవి నుంచి తొలగించాలి



**హనుమాన్ జంక్షన్,జనవరి 9 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా డి సి సి అధ్యక్షులు గొల్లు కృష్ణ ఆదేశాల మేరకు గురువారం గన్నవరం నియోజ వర్గం బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో బాబా సాహెబ్ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడ డాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. అంబేద్కర్ ని అవమానించడం అంటే ఈ దేశంలో ఉన్న 140 కోట్ల మంది భారతీయలను అవమానించినట్లేనని మనోభావాల్ని దెబ్బతీసిన అమితాషా ని దేశద్రోహి గా పరిగణించిన తక్షణమే కేంద్ర మంత్రి పదవి నుంచి తప్పించి పార్లమెంటు సభ్యత్వం తొలగించి దేశ బహిష్కరణ చేయవలసినదిగా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ..అమిత్ షా మాట్లాడిన మాటలు కేవలం అమిత్ షావె కావు ఎన్డీఏ ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ వైఖరిగా దేశ ప్రజలందరూ భావించి ఈ దేశంలో మతతత్వ పార్టీ అయినటువంటి బిజెపిని తరిమికొట్టాలన్నారు. అలాగే రాజ్యాంగ వాదులు ప్రజాసంఘాలు మానవ హక్కుల కోసం పనిచేసే ప్రతి ఒక్కరు మతోన్మాదివాదుల. పట్లా ఇదే వైఖరిని కొనసాగిస్తూ. ఉన్న వాళ్ళని దేశం నుండి తరిమి కొట్టి దేశాన్ని రక్షించుకోవలిసిన.బాధ్యత భారతీయుల అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా మహిళా అధ్యక్షురాలు తమలం ఝాన్సీ రాణి , డిసిసి ప్రధాన కార్యదర్శి. నందూరి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ఆళ్ల సాంబశివరావు , అక్కినేని వరప్రసాద్ , నత్త మనోహర్ రాజు , నత్త రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటు సారా తయారీ దారుల పై ఎస్ఐ పైడి బాబు మెరుపు దాడి




**కృత్తివెన్ను,జనవరి 9 (వార్తాప్రభ) :** విశ్వసనీయ సమాచారం ప్రకారం దొంగ చాటుగా మండల పరిధిలోగల నిడమర్రు గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్నట్లు తెలియ రావటంతో కృత్తివెన్ను ఎస్ఐ పైడి బాబు తన సిబ్బందితో గురువారం ఉదయం పది గంటల ప్రాంతంలో మెరుపు దాడి చేసి నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఎస్ఐ ఏ పైడి బాబు మాట్లాడుతూ నాటు సారా తయారు చేస్తున్న వ్యక్తిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని అతని వద్ద నుంచి రెండు లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి సదరు వ్యక్తిని రిమాండ్కు పంపించడం జరిగిందని తెలిపారు అంతేగాక మండల పరిధిలో గల చిన్న పాండ్రాక గ్రామంలో ఒక వ్యక్తి వద్ద 10 అక్రమ మద్యం సీసాలు కృత్తివెన్ను గ్రామంలో ఒక మహిళ వద్ద 20 అక్రమ మద్యం సీసాలు కృత్తివెన్ను లక్ష్మీపురం గ్రామంలో మరొక వ్యక్తి వద్ద 20 మద్యం సీసాలు దొరకడంతో వీరందరిపై కేసులు నమోదు చేసి లభ్యమైన అక్రమ మద్యం సీసాలను అన్నింటినీ సీజ్ చేసినట్లు ఎస్సై ఒక ప్రకటనలో తెలిపారు

# నిడమర్రు పంచాయితీలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కృత్తివెన్ను,జనవరి 9 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు పంచాయతీ పరిధిలో గల బూత్ నెంబర్ 205 లో కృతయుని మండల డిసి వైస్ చైర్మన్ బొర్రా ఏడుకొండలు మరియు దాసరి బాల యేసు వేముల హరిబాబు మరియు బొర్రా రాధాకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు కార్యక్రమమును నిర్వహించారు అధిక సంఖ్యలో పార్టీ సభ్యత్వాలు నమోదు అయినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఉమ్మడి పార్టీల నాయకులు పాల్గొన్నారు

# సంబరంగా సంక్రాంతి వేడుకలు





**కంకిపాడు,జనవరి 9 (వార్తాప్రభ) :** మండలంలోని ఈడుపుగల్లు గ్రామంలోని నలంద విద్యానికేత వసంత క్యాంపస్ లో ఆనందోత్సాహాల నడుమ సంబరం గా సంక్రాంతి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పునాదిపాడు యూనియన్ బ్యాంక్ మేనేజర్ యు ఉమాదేవి, నలంద విద్యాసంస్థల సిఎసి ఎల్. సుధారాణి పాల్గొని భోగి మంటలు వెలిగించారు, ప్రిన్సిపల్ పి నాగలక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారికి భోగిపల్లి పోశారు. దీనిలో భాగంగా చిన్నారుల తల్లిదండ్రులకు ఆంధ్ర వంటకాలు, రంగవల్లులు పోటీలు నిర్వహించి పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంప్రదాయాలు తలపించే విధంగా పూరీలు, పొంగళ్ళు, హరిదాసు కీర్తనలతో నలంద ప్రాంగణం పల్లెటూరి వాతావరణం తలపించిందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను పాటించి చిన్నతనం నుంచి విద్యార్థిని,విద్యార్థులకు ఆచారాలపై ముక్కు పెంచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎంపీపీ గరుడ ప్రసాద్



**కృత్తివెన్ను,జనవరి 9 (వార్తాప్రభ) :** మండల పరిధిలోగల లక్ష్మీపురం గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీపీ గరుడ ప్రసాద్ గురువారం నాడు సందర్శించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అల్తాఫ్ హుస్సేన్ ను సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులకు సంబంధించి మెడిసిన్ అందుబాటులో ఉన్నదా లేదా అని ఆరా తీశారు ఆరోగ్య కేంద్రంలో గల రోగులను పరామర్శించి వైద్య సిబ్బంది సేవలను గురించి వాకబు చేశారు లక్ష్మీపురం పీహెచ్ సీని సందర్శించిన ఎంపీపీ సంతృప్తిని వ్యక్త పరిచారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పులగం సుబ్రహ్మణ్యం మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# చీఫ్ సెక్రటరీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు - ఏపీ హంస

**అమరావతి,జనవరి 9 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్లో రికగ్నైజేషన్ సంఘం అయినా ఏపీ హంస ప్రతినిధి బృందం చీఫ్ సెక్రెటరీ కె. విజయానంద్ ను ఆయన ఛాంబర్ లో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా మారేడుమిల్లిలో జరిగిన దారుణాన్ని సిఎస్ కి వివరించి ఇటువంటి చర్యలు మరలా జరగకుండా ఉండటానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా మొన్న రెగ్యులరైజేషన్ ప్రాసెస్లో రెగ్యులర్ కాకుండా మిగిలిపోయిన కాంటాక్ట్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయవలసిందిగా కోరడం జరిగింది. మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో ఉన్న ఇతర సమస్యలన్నిటిని చర్చించడానికి వారిని సమయం అడగగా ప్రత్యేక ఏర్పాటు చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అరవ పాలు, మరియు ట్రెజరరీ వై. శ్రీనివాస్, జాయింట్ జనరల్ సెక్రెటరీ జాన్ హేన్రి, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ రామకృష్ణ, విజయవాడ సిటీ ప్రెసిడెంట్ జే. సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక.. సంక్రాంతి

● ఎన్టీఆర్ స్టేడియంలో సంక్రాంతి సంబరాలు-2025 ప్రారంభించిన ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు..






**గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** మన తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపం సంక్రాంతి పండుగలని గుడివాడ ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు - 2025ను కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సంబరాల ప్రారంభోత్సవ సభలో యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఖ్యాతిని దశదిశలా చాటిన అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదనం ఉట్టిపడేలా స్టేడియంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళా సోదరీమణులను ప్రోత్సహిస్తూ, చిన్నారులను ఉత్సాహపరిచేలా ముగ్గుల పోటీలు, రంగవల్లులు పోటీలు, కబాడీ లాంటి సాంప్రదాయ క్రీడలతో పాటు 13 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. పదో తేదీ సాయంత్రం నిర్వహించే ముగింపు పోటీల్లో విజేతలకు బహుమతులు అందించడంతో పాటుగా సంబరాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని ఆయన తెలిపారు. తొలి రోజు ప్రారంభమైన ముగ్గుల పోటీలు, రంగవల్లుల పోటీలను కమిటీ సభ్యులతో కలిసి యలవర్తి శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిల్లారపు రంగ ప్రసాద్, లైఫ్ మెంబర్ పిన్నమనేని సాంబశివరావు, కమిటీ సభ్యులు మున్నలూరి లక్ష్మణరావు, ముగ్గుల పోటీల పర్యవేక్షకులు లక్ష్మీ కుమారి, దీవెన, రమ్య, కొలుసు సునీత, నిర్మల, పొట్లూరు రమాదేవి, యార్లగడ్డ సుధారాణి, పెద్ద సంఖ్యలో మహిళలు, స్టేడియం కమిటీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముగ్గులు పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు..

● ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు.. పెద్ద ఎత్తున పాల్గొన్న పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన మహిళలు.. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత..





**గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** ముగ్గుల పోటీలు సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీకలు అని ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు యమ్. దీవెన అన్నారు. గురువారం గుడివాడ మున్సిపల్ కార్యాలయం నందు ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ వారీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పట్టణంలోని పలు ప్రాంతాలలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు దీవెన మాట్లాడుతూ మహిళలు ఉదయం పూట ఇళ్ళ ముందు ముగ్గులు వేయడం మంచి వ్యాయామమన్నారు. దీంతోపాటు మహిళల్లో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలు ఐక్యతకు, అప్యాయతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్ సెక్రటరీ వి. ప్రతిమ, ట్రెజరర్ యమ్. కృష్ణకుమారి అలాగే మెప్మా సిఎంఎం కె.ఇ.వి. బసవేశ్వరరావు మరియు గుడివాడ బిజెపి నాయకులు ఎం. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం తహశీల్దారుగా అబ్దుల్ దారియా

● స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పై వెళుతున్న బాలకృష్ణారెడ్డి ని సన్మానించిన కార్యాలయం సిబ్బంది





**మైలవరం,జనవరి 9 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండల తహశీల్దార్ గా కార్యాలయము నందు ప్రస్తుతం పనిచేస్తున్న స్పెషల్ డిప్యూటీ తహశీల్దారు(ఎన్నికల విభాగం)అయిన అబ్దుల్ దారియా గురువారం పూర్తి అదనపు భాధ్యతలు స్వీకరించారు.ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ డివిజన్, మైలవరం మండలం తహశీల్దార్ గా ఇప్పటివరకు పనిచేసిన గడ్డం బాలకృష్ణా రెడ్డి కి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏటపాక, యూనిట్-I, రాజమండ్రికి పదోన్నతి పై వెళ్లారు.ప్రస్తుతం తహశీల్దారు కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ తహశీల్దారు(ఎన్నికల విభాగం) లో పనిచేస్తున్న అబ్దుల్ దారియా కి మైలవరం మండల తహశీల్దారుగా పూర్తి అదనపు భాధ్యతలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అబ్దుల్ దారియా కి కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

**గడ్డం బాలకృష్ణా రెడ్డి ని సన్మానించిన కార్యాలయ సిబ్బంది:** స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఏటపాక, యూనిట్-I, రాజమండ్రి కి పదోన్నతి పై వెళుతున్న గడ్డం బాలకృష్ణా రెడ్డి కి కార్యాలయ సిబ్బంది,సర్వే విభాగము, గ్రామ రెవిన్యూ అధికారులు, మైలవరం మండల రేషన్ డీలర్లు గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాలకృష్ణా రెడ్డి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# తిరుపతి ఘటనలో ఆరుగురు మృతి బాధాకరం..

● వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి.. ● తిరుపతి ఘటన బాధ్యులపై క్రిమినల్ చర్యలు చేపట్టాలని వైసీపీ నేతలు డిమాండ్..



**గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** తిరుపతి తొక్కిసలాటలో ఆరుగురు మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు డిమాండ్ చేశారు. స్థానిక భయ్యా వారి వీధిలోని ఆయన కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి హనుమంతరావు మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యం, టీటీడీ బోర్డు అసమర్థత వల్లే తొక్కిసలాట ప్రమాదం జరిగిందని మండలి హనుమంతరావు ఆరోపించారు. ప్రపంచంలోనే హిందువులకు అత్యంత పవిత్రమైన తిరుపతి పుణ్యక్షేత్రంలో ఇంతటి దారుణ ఘటన జరగడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, మరియు స్వయం ప్రతిపత్తి గల టిటిడి బోర్డు వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగిందని, దేవాదాయ శాఖ మంత్రి మరియు టిటిడి పాలక సభ్యులు రాజీనామా చేయాలని హనుమంతరావు డిమాండ్ చేశారు. దశాబ్దాల టిటిడి చరిత్రలో ఎన్నడూ ఇంతటి దారుణ దుర్ఘటన జరగలేదని, ప్రభుత్వ తప్పిదానికి అధికారులపై నెపం నెట్టి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశములో వైసీపీ నేతలు కొంకితల ఆంజనేయప్రసాద్, టి.వి.రమణకుమార్, తుల్లిమిల్లి యశయ్య, దుద్దు చిన్నా, షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు దక్కిన అరుదైన గౌరవం

● మరో ప్రపంచ వేదికపై 'యడవల్లి'కి ఆత్మీయ సత్కారం






**విజయవాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా నూజివీడు మండలం బత్తులవారిగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ అభ్యుదయ కవి, రచయిత, సినీ విశ్లేషకులు యడవల్లి శ్రీనివాసరావు ప్రతిభకు అరుదైన గౌరవం దక్కింది.రాజమహేంద్రవరంలో ఈనెల 8,9 తేదీల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం, గోదావరి గ్లోబల్ యూనివర్శిటీ (జిజియు) సహకారంతో గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జిఐటి) ప్రాంగణంలో ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా జరిగాయి.ఈ మహాసభల్లో భాగంగా కందుకూరి వీరేశలింగం పంతులు వేదికపై జరిగిన కవి సమ్మేళనంలో యడవల్లి శ్రీనివాసరావు 'తెలుగుకు వెలుగునిద్దాం' పేరుతో స్వీయ కవితాగానం చేశారు.ప్రపంచస్థాయికి వెలిగి-అంతరించిపోతున్న భాషల్లో తెలుగు ఉండకూడదనే లక్ష్యంతో ఈ కవిత సాగింది.తెలుగు భాష ఔన్నత్యాన్ని గుర్తుచేస్తూనే భాషలు అంతరించకూడదనీ, తెలుగు అభ్యున్నతికి, తెలుగు సౌభాగ్యాన్ని కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తన కవిత ద్వారా వివరించారు.అనంతరం నన్నయ వేదికపై జరిగిన కవులు, రచయితల సమావేశానికి హాజరై ఆత్మీయ అతిథిగా సందేశాన్ని ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ తెలుగువారు విస్తరించివున్నారనీ, అలాంటి భాష ప్రపంచస్థాయిగా ఎదిగిన క్రమంలో పరభాషపై వ్యామోహంతో తెలుగును నిర్లక్ష్యం చేయొద్దనీ, మాతృభాషను మృతభాష కాకుండా చూడాలని కోరుతూ ఇచ్చినసందేహం ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం సాయంత్రం ప్రధాన వేదికపై జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు (శ్రీ చైతన్యరాజు), యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధిపతి ఆచార్య డాక్టర్ తరపట్ల సత్యనారాయణ తదితరులు యడవల్లి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.

# నారాయణ ఇ టెక్నో స్కూల్, గుడివాడ లో ఘనంగా జరిగిన సంక్రాంతి సంబరాలు..




**గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక రాజేంద్రనగర్ లోని నారాయణ ఇ టెక్నో స్కూల్ గురువారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. భోగిమంటలతో అందమైన రంగవల్లికల నడుమ గొబ్బిళ్ళతో, గంగిరెద్దుల సందడితో, సంక్రాంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చిన్నారి విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చేతులు మీదుగా భోగిపళ్ళు పోశారు. విద్యార్థులు అందరూ సంప్రదాయ వస్త్రాదరణతో సంక్రాంతి పండుగ గీతాలు ఆలపించి వివిధ నృత్యాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బి వి కె సుమంత్ మాట్లాడుతూ తెలుగువారి అతి పెద్ద పండుగ సంక్రాంతి అని రైతులు ఆరు నెలలు కష్టపడి పంట చేతికి వచ్చిన సందర్భంగా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని, విద్యార్థులైన వారు మన పండగల యొక్క పరమార్థం తెలుసుకొని మన సంస్కృతి సంప్రదాయాన్ని తెలుసుకొని వారిని గౌరవిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుతూ భోగి భాగ్యాలతో భోగిని సకల సంపదలతో సంక్రాంతిని కన్నులు పండుగ కనుమను అందరూ జరుపుకోవాలని తెలియజేశారు ఈ సంక్రాంతి వేడుకల్లో ఏవో సిహెచ్. జయకుమార్ అకాడమిక్ డీన్ అమర్, పిఈటి సాయి చందు, ప్రైమరీ ఉపాధ్యాయురాలు స్వరూప రాణి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందజేయడం అభినందనీయం



**కాకినాడ రూరల్/ వేంళంగి,జనవరి 9 (వార్తాప్రభ) :** గర్భిణీ స్త్రీలు మంచి ఆహారంతో పాటు, తేలికపాటి వ్యాయామం చేయడం వలన సుఖ ప్రసవం జరుగుతుందని జిల్లా గవర్నర్ వనం శ్రీనివాసరావు అన్నారు.గురువారం అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ శ్రీ పద్మారాం జీవితకాల క్లబ్ అధ్యక్షులు పెంకే శివకుమార్ ఆధ్వర్యంలో వేళంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలని ఉద్దేశం తోటి గర్భిణీ స్త్రీలు అందరికీ పండ్లు అందజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ అలై.వనం శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ పద్మారావు క్లబ్ ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేస్తూ సమాజంలో అందరికీ ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని తద్వారా జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా కృషి చేయాలని అన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేళంగి వైద్య అధికారి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ క్లబ్ ద్వారా పట్టణ ప్రాంతాల్లో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇటువంటి మంచి కార్యక్రమాలు చేపట్టడం చాలా ఆనందంగా ఉందని కబ్ల్ సేవలు అభినందించారు.క్లబ్ అధ్యక్షులు పెంకే శివకుమార్,ట్రెజరర్ వి వి. ప్రసాద్ క్లబ్ సెక్రటరీ దాని వీరభద్రరావు,ఎస్సీ సూపర్వైజర్ గోవింద బాబు, హెచ్ ఈజ్ కృష్ణ శేఖర్, హెచ్ ఎస్. రమణమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో సంక్రాతి సంబరాలు





**జి.కొండూరు,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక ఆక్స్ ఫర్డ్ హైస్కూల్ లో సంక్రాతి సంబరాలు అంబరాన్నంటా యి.ఈ నెల 10వ తేదీ నుంచి సంక్రాతి సెలవులు కావడంతో పాఠశాల యజమాన్యం ముందుగానే సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ముందుగా పాఠశాల చైర్మన్ కొల్లి నాగేశ్వరరావు భోగి మంటలు వెలిగించి చిన్నారులకు భోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ముగ్గుల పోటీ లు నిర్వహించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీకి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన స్వాతి రెడ్డి, కవిత లు విజేత లను ప్రకటించారు.పాఠశాల చైర్మన్ విజేతలకు,నాయయనిర్ణేతలకు జ్ఞాపికలు అందచేశారు.



**గురువారం గుడివాడ లోని చెంచుపేట లోని బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు గుడివాడ 1 టౌన్ పోలీస్ వారికి రాబడిన విశ్వసనీయ సమాచారం పై క్రిష్ణా జిల్లా ఎస్పి గారైన శ్రీ ఆర్. గంగాధర్ రావు గారు, గుడివాడ ఇన్చార్జి డిఎస్పి గారైన శ్రీ ఎండి అబ్దుల్ సుభాని గారు ఆదేశాలు మేరకు గుడివాడ 1 టౌన్ ఇన్స్పెక్టర్ గారు వారి సిబ్బంది తో రైడ్ చేసి 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5400/- నగదు స్వాధీనం చేసుకున్నారు.**

-గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :

# ప్రధాని గుర్తింపు మా బాధ్యతను మరింత పెంచింది - శ్రీసిటీ ఎండీ



**తిరుపతి,జనవరి 9 (వార్తాప్రభ)** ఆంధ్రప్రదేశ్‌ను తయారీ కేంద్రంగా మార్చడంలో శ్రీసిటీ కీలక పాత్రను గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నిన్న విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ప్రధాని, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం వంటి కార్యక్రమాల ద్వారా రాష్ట్ర పారిశ్రామిక వృద్ధికి మరియు ప్రపంచ తయారీ రంగంలో భారతదేశం అగ్రగామిగా ఎదగడానికి శ్రీసిటీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. ప్రధాన మంత్రి గుర్తింపు పొందడం తమకు గర్వకారణమని వ్యాఖ్యానించిన శ్రీసిటీ ఎండీ, అదే సమయంలో ఆయన గుర్తింపుతో మా భాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రధాని 'ఆత్మ నిర్భర్ భారత్', 'మేక్ ఇన్ ఇండియా ఫర్ వరల్డ్' లక్ష్యాలకు అనుగుణంగా శ్రీసిటీలో ప్రపంచ స్థాయి పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి ఇది ప్రేరణగా పనిచేస్తుందన్నారు.అలాగే తమకు నిరంతర ప్రోత్సాహం అందిస్తున్న ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడి గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీసిటీ అభివృద్ధికి, రాష్ట్ర పారిశ్రామిక ప్రగతిలో శ్రీసిటీ కీలక పాత్రకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న విశేష సహాయ సహకారాలు ఎంతగానో దోహద పడ్డాయన్నారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, పెట్టుబడులను ఆకర్షించడం, అగ్రశ్రేణి పారిశ్రామిక గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ స్థానాన్ని బలోపేతం చేయడం కోసం శ్రీసిటీ కట్టుబడి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# హిందూ క్యాలెండర్ ప్రాముఖ్యత పెరగవలసిన అవసరం ఉంది



● వి హెచ్ పి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్

**పెడన,జనవరి 9 (వార్తాప్రభ) :** క్యాలెండర్ పంచాంగం యొక్క ప్రాంతంలో పరిశోధన కు మద్దతు పెరగవలసిన అవసరం చాలా ముఖ్యమైనది అని విశ్వాహిందూ పరిషత్ కృష్ణా జిల్లా అధ్యక్షుడు డా. బూరగడ్డ శ్రీనాద్ అన్నారు. సాంస్కృతిక ప్రాముఖ్యత చారిత్రక లోతులతో కూడిన ఈ పురాతన వ్యవస్థ సమయాన్ని ట్రాక్ చేసే సాధనంగా మాత్రమే కాకుండా వారి వ్యవసాయ పద్ధతులు మతపరమైన ఆచారాలు సామాజిక ఆచారాలలో తరాలకు మార్గనిర్దేశం చేసే సాంప్రదాయ జ్ఞానం యొక్క రిపోజిటరీగా కూడా పనిచేస్తుందన్నారు.పంచగంపై మన అవగాహనను పెంపొందించుకోవడం ద్వారా సాంస్కృతిక వారసత్వంలోని ఈ అమూల్యమైన అంశాన్ని మనం కాపాడుకోగలం అది భవిష్యత్ తరాలకు భద్రపరచబడుతుందని నిర్ధారిస్తుంది. ఇంకా ఈ క్యాలెండర్ వ్యవస్థ యొక్క లోతైన అన్వేషణ ఆధునిక అభ్యాసాలను సుసంపన్నం చేస్తుందన్నారు. ఇది ప్రాచీన జ్ఞానాన్ని సమకాలీన జీవితంలోకి చేర్చడానికి అనుమతిస్తుంది తద్వారా మానవ నాగరికతను ఆకృతి చేసిన అంతర్దృష్టులు మరియు తత్వాల పట్ల ఎక్కువ ప్రశంసలను పెంచుతుందని చెప్పారు.ఈ చొరవ పండితులు అభ్యాసకులు సంఘాల మధ్య సహకార ప్రయత్నాన్ని కోరుతుంది. ఈ రంగంలోని నిపుణులు తమ జ్ఞానాన్ని పంచుకోవడానికి ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనలను నిర్వహించడానికి నేటి ప్రపంచంలో హిందూ క్యాలెండర్ యొక్క ఔచిత్యం గురించి అర్థవంతమైన సంభాషణలో పాల్గొనడానికి ఒక వేదికను సృష్టించడం చాలా అవసరం అని శ్రీనాద్ అభిప్రాయ పడ్డారు.అలా చేయడం ద్వారా హిందూ క్యాలెండర్ యొక్క ప్రాముఖ్యతను గుర్తించడమే కాకుండా సమకాలీన సమాజంలో జరుపుకునేలా మనం నిర్ధారించుకోవచ్చు. పంచాంగం యొక్క ప్రాముఖ్యతను మిలియన్ల మంది జీవితాలలో దాని పాత్రను హైలైట్ చేసే బహిరంగ ఉపన్యాసాలు వర్క్‌షాప్‌లు సాంస్కృతిక ఉత్సవాలతో సహా ఈ వేడుక అనేక రూపాలను తీసుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాలు చైనీస్ హిబ్రూ బాబిలోనియన్ గ్రెగోరియన్ క్యాలెండర్‌ల వంటి వాటి స్వంత విభిన్న క్యాలెండర్‌లను కలిగి ఉన్నాయి. ప్రతి ఒక్కటి వారి వారి సంస్కృతులలో లోతైన ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. ఈ క్యాలెండర్‌లు వారి సమాజాల గుర్తింపు సంప్రదాయాలకు అంతర్భాగమైనట్లేనని శ్రీనాద్ అన్నారు.

# వాసవి క్లబ్ కపుల్స్, గుడివాడ 2025 నూతన కార్యవర్గం ఎంపిక..



**గుడివాడ,జనవరి 9 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము నందు బుధవారం సాయంత్రం నూతన కార్యవర్గం గా అధ్యక్షులుగా పెదమల్లు లక్ష్మీనారాయణ గుప్తా (బాబ్జి), కార్యదర్శిగా పెదమల్లు గోపాలకృష్ణమూర్తి, కోశాధికారిగా పెదమల్లు గంగాధర్ రావు లను ఎంపిక చేసినట్లుగా తక్షణ మాజీ అధ్యక్షులు నీలిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లిపుల్ తాతా రజనీకుమారి, రీజియన్ చైర్పర్సన్ కందులు సురేష్ కుమార్, రీజియన్ సెక్రటరీ కంభంపాటి లక్ష్మణ్, వాసవి క్లబ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ గాదే మోహన్ బాబు, క్లబ్ పూర్వపద్యక్షులు బచ్చు జగన్ వెంకట మురళీకృష్ణ తదితరులు పాల్గొని నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

# విశ్వకవి లో సంక్రాంతి సంబరాలు విద్యార్థుల్లో పెల్లుబికిన ఆనందం



**హనుమాన్ జంక్షన్, జనవరి 9 (వార్తాప్రభ) :** సంక్రాంతి సంబరాలు గురువారం హనుమాన్ జంక్షన్ విశ్వకవి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని అనిత , కొమ్మినేని ముఖర్జీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు కళ్ళకు కట్టినట్టు చూపించారు. తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థుల వేషధారణలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. బోగీ మంటలు, బోగీ పళ్ళు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, పాటశాల ఆవరణ మారుమ్రోగింది. తెలుగు దనం ఉట్టిపడేలా చేసిన ఏర్పాట్లను చూసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ఆనందం వ్యక్తం చేశారు. పాటశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఆటపాటలతో విద్యార్థులు కేరింతలు కొట్టారు. సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. రైతు కుటుంబం యొక్క జీవితాన్ని స్టేజి పై కళ్ళకు కట్టినట్లు చూపించిన విద్యార్థుల హావభావాలు కన్నీరు పెట్టించాయి. ఈ కార్యక్రమంలో. బాపులపాడు మండల విద్యాశాఖధికారుల రాం బాల సింగ్, బి. సురేష్ కుమార్, జిల్లా పరిషత్ మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు , స్రవంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వీరమాచినేని సత్యప్రసాద్, శ్రీదేవి, అన్నపూర్ణ ఏజన్స్ అధినేత నూలు నరసింహారావు, రైతు నాయకులు పుట్టి రాంబాబు, నండూరి సత్య వెంకటేశ్వర శర్మ, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మూల్పూరి సాయి కళ్యాణి, డాక్టర్ ఎన్. లలితా కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188